

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 30, జూన్ 2025 | 16 పేజీలు








## హుజురాబాద్ సిగలో..

## తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కమలం.. ?

## బిజెపిలో ఇమిడిపోయిన ఈటల..

## హుజురాబాద్‌కు పూర్వ వైభవం..

రాష్ట్ర మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి బిజెపి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు, డికె అరుణ పేర్లు పోటాపోటీగా వినిపిస్తున్నప్పటికి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి కులగణన చేపట్టిన అనంతరం బిసిల జనాభా ఘణనీయంగా పెరిగిపోవడంతో అన్ని రాజకీయ పార్టీల ఆలోచనలు బిసి సమాజం వైపు తొంగి చూస్తుంది. ఈ దిశలోనే 25 సంవత్సరాల ఆపార రాజకీయ అనుభవం, తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా, ఏడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు క్యాబినేట్ ిగా అనుభవం ఉన్న ఈటల రాజేందర్ రాష్ట్రంలో బిసి సామాజిక వర్గంలో చాణక్యనీతితో రాజకీయంగా కదుపుతూ, సబ్బండ వర్గాలకు చేరువైన ఈటల రాజేందర్ 2023డిసెంబర్‌లో హుజురాబాద్ అసెంబ్లీ ండి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన, 2024 పార్లమెంట్ ఎన్నికలలో దేశంలో అతిపెద్ద పార్లమెంట్ యిన మల్కాజ్‌గిరి ప్రాంతం నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన విషయం విధితమే.

# రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటల..!

2 లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ అంటేనే.. క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకుంటారు. కిందిస్థాయి కార్యకర్త మొదలుకుని, ప్రధాని స్థాయి వరకు “సబ్ కా సాత్.. సబ్ వికాస్” అన్న నినాదానికి కట్టుబడికి ఉంటారు. ఇప్పుడు సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి కోసం ఆ పార్టీలో పుట్టి పెరిగిన అతిరథ మహారథులు తమ వంతుగా అధ్యక్ష పగ్గాలు పట్టడానికి ఎవరికి వారు రాష్ట్ర స్థాయి నుండి కేంద్ర బిజెపి అధిష్టానం వరకు గుట్టు చప్పుడు కాకుండా పావులు కదుపుతూ వచ్చారు. ఎట్టకేలకు బిజెపి కేంద్ర అధిష్టానం రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవికి జూలై 1వ తేదిన ప్రకటిం చడానికి పచ్చజెండా ఊపడంతో, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఆశించే నేతల్లో ఉత్కంఠ నెలకొనగా, మరికొన్ని గంటలలోపే రాష్ట్ర రథసారధి పేరు అధిష్టానం ప్రకటించబోతున్నది.



## 42 శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్

## పోరుకు బీసీ సంఘాలు

# సన్నద్ధం

2వ పేజీలో...

ప్రభాతవార్త పెద్దపల్లి బ్యూరో : స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలకు సిద్ధమవు తున్నాయి. నెల రోజుల్లో గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఎన్నికల అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్లకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయి.

## నిందితులకు శిక్ష పడేలా

# కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి

## ఎస్పి అశోక్ కుమార్



2వ పేజీలో...

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత, నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో సమావేశం నిర్వహించారు.

# రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటల..!

## హుజురాబాద్ సిగలో.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కమలం.. ?

### బిజెపిలో ఇమిడిపోయిన ఈటల.. హుజురాబాద్‌కు పూర్వ వైభవం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ అంటేనే.. క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకుంటారు. కిందిస్థాయి కార్యకర్త మొదలుకుని, ప్రధాని స్థాయి వరకు "సబ్ కా సాత్.. సబ్ వికాస్" అన్న నినాదానికి కట్టుబడికి ఉంటారు. ఇప్పుడు సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి కోసం ఆ పార్టీలో పుట్టి పెరిగిన అతిరథ మహారథులు తమ వంతుగా అధ్యక్ష పగ్గాలు పట్టడానికి ఎవరికి వారు రాష్ట్ర స్థాయి నుండి కేంద్ర బిజెపి అధిష్టానం వరకు గుట్టు చప్పుడు కాకుండా పావులు కదుపుతూ వచ్చారు. ఎట్టకేలకు బిజెపి కేంద్ర అధిష్టానం రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవికి జూలై 1వ తేదిన ప్రకటించడానికి పచ్చజెండా ఊపడంతో, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఆశించే నేతల్లో ఉత్కంఠ నెలకొనగా, మరికొన్ని గంటలలోపే రాష్ట్ర రథసారధి పేరు అధిష్టానం ప్రకటించబోతున్నది. అందులో రాష్ట్ర మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి బిజెపి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు, డికె అరుణ పేర్లు పోటాపోటీగా వినిపిస్తున్నప్పటికి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి కులగణన చేపట్టిన అనంతరం బిసిల జనాభా ఘణనీయంగా పెరిగిపోవడంతో అన్ని రాజకీయ పార్టీల ఆలోచనలు బిసి సమాజం వైపు తొంగిచూస్తుంది. ఈ దిశలోనే 25 సంవత్సరాల ఆపార రాజకీయ అనుభవం, తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా, ఏడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు క్యాబినేట్ మంత్రిగా అనుభవం ఉన్న ఈటల రాజేందర్ రాష్ట్రంలో బిసి సామాజిక వర్గంలో చాణక్యనీతితో రాజకీయంగా పావులు కదుపుతూ, సబ్బండ వర్గాలకు చేరువైన ఈటల రాజేందర్ 2023డిసెంబర్‌లో హుజురాబాద్ అసెంబ్లీ స్థానం నుండి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన, 2024 పార్లమెంట్ ఎన్నికలలో దేశంలో అతిపెద్ద పార్లమెంట్ స్థానం అయిన మల్కాజ్‌గిరి ప్రాంతం నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన విషయం విధితమే. బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక, ఆ పార్టీ నుండి తానే బయటకు వచ్చిన ఈటల భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆనాటి నుండి బిజెపి రాష్ట్ర, కేంద్ర అధిష్టానం ఆయనకు అడుగడుగున అన్ని స్థాయిలలో, పార్టీలో ప్రాధాన్యతను ఇస్తూ, కేంద్రంలో వివిధ కమిటీలలో ఆయనకు హోదాలు కల్పించారు. బిజెపి రాష్ట్ర అధిష్టానంలో ఈటలకు ఒకరిద్దరు బిజెపి నేతలతో అంతర్గతంగా పొరపొచ్చలు ఉన్నప్పటికి, ఎక్కడ బయటపడకుండా కేంద్ర బిజెపి అధిష్టానాన్ని నమ్ముకుని ఈరోజు వరకు అడుగులు ముందుకు వేసిన ఈటల రాజేందర్ అయితేనే బిసి సామాజిక వర్గాలతో పాటు అన్ని వర్గాలను మమేకం చేసుకుని, ముందుకు సాగుతూ రాష్ట్రంలో బిజెపి పార్టీని 2028 ఎన్నికల నాటికి మరింత బలోపేతం చేస్తాడన్న బలమైన నమ్మకంతో భారత ప్రదాని నరేంద్రమోడి, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆ పార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా లోలోపల తెలంగాణ రాష్ట్రానికి బిసి సామాజిక వర్గానికి చెందిన ప్రజబలం ఉన్న ఈటల రాజేందర్‌ను ఖరారు చేసినట్లు అత్యంత విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. నిజామాబాద్‌లో ఆదివారం పసుపుబోర్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్‌షా బిజెపి సీనియర్ పార్లమెంట్ నాయకులతో, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిని ఆశిస్తున్న ఒక్కక్కరితో ఒంటరిగా మాట్లాడి నచ్చచెప్పినట్లు తెలిసింది. తెలంగాణ రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులనే ఇప్పుడు సంవత్సరంనర కాలంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే తొవ్వలో నడుస్తుందని, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై పూర్తి స్థాయిలో అసంతృప్తిగా ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తే.. 2028 నాటికి భారతీయ జనతా పార్టీ 100 స్థానాలు సాధించి, అధికారం చేపడుతుందని, దానికి బిజెపి నేతలంత కలిసికట్టుగా పనిచేయాలని అమిత్‌షా హితబోద చేసినట్లు సమాచారం. అందరిని బుజ్జగించడంతో హుజురాబాద్ రాజకీయాలలో ఏడు సార్లు శాసనసభ్యునిగా విజయం సాధించిన ఈటల రాజేందర్ తప్పనిసరి పరిస్థితుల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నుండి గెలుపొంది ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు ఆనాడు కేంద్ర బిజెపి అధిష్టానం ఈటల రాజేందర్‌కు ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర బిజెపి పగ్గాలు అప్పగించడానికి సంసిద్ధమైనట్లు సమాచారం. దీనితో హుజురాబాద్ సిగలో.. రాష్ట్ర బిజెపి కమలం మరింత వికసించబోతుంది. ఈటల రాజేందర్ ఇక ఆయన దృష్టి అంత హుజురాబాద్ శాసనసభ స్థానంపై నిలిపి, తన పూర్వ వైభవాన్ని చాటుకోవడానికి ఆ దిశగా అడుగులు వేస్తూ, బిజెపి రానున్న కాలంలో అధికారంలోకి వస్తే బిజెపి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి హుజురాబాద్ అసెంబ్లీ స్థానానికే దక్కుతుందని హుజురాబాద్‌కు పూర్వ వైభవం మరోసారి రాబోతుందని రాజకీయ వర్గాలు, మేధావి వర్గాలు వాపోతున్నాయి.

### నేడే ఈటల బిజెపి అధ్యక్ష పదవికి నామినేషన్..?

భారతీయ జనతా పార్టీ ఏ పనిచేసిన, ఏస్థాయి ఎన్నికైన నియమ, నిబంధనలకు లోబడి పారదర్శకంగా స్వచ్ఛతకు నిలువట్టద్దంగా నిలుస్తుంది. అలాంటిది సోమవారం నాడు భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికల నియమావళి ప్రకారం నిబంధనలకు లోబడి నామినేషన్ దాఖలు చేయవల్సి ఉంటుంది. అలాంటిది పార్టీ కేంద్ర అధిష్టానం అధేశం మేరకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఒక్కడే అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేస్తాడన్న విషయం ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. సాయంత్రం నామినేషన్ల ఘట్టం ముగిసే వరకు ఒకే నామినేషన్ పడడం వల్ల ఈటల రాజేందర్‌కే రాష్ట్ర తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా జూలై 1 మంగళవారం కేంద్ర అధిష్టానం ప్రకటించనుంది. దీనితో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేటి తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి, మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహరావు హుజురాబాద్ నుండి కాంగ్రెస్‌కు ప్రాతినిత్యం వహిస్తే, నేడు నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్‌లో రాజకీయంగా ఇక్కడి ప్రజల రాజకీయ భిక్ష స్వీకరించిన ఈటల రాజేందర్ హుజురాబాద్ సిగలో.. రాష్ట్ర బిజెపి కమలాన్ని పొదగనున్నారు. దీనితో మరోమారు దేశ చరిత్రలో, రాష్ట్ర చరిత్రలో హుజురాబాద్‌కు మరోమారు మంచిరోజులు వచ్చాయని, ఈ ప్రాంత కరీంనగర్ జిల్లా ప్రజలు ఆనందోత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఎమైన భారతదేశంలో ఒకనాడు రెండు పార్లమెంట్ స్థానాలతో రాజకీయ అక్షరభ్యాసం చేసిన భారతీయ జనతా పార్టీ నేడు 11 సంవత్సరాలుగా భారతదేశాన్ని ఏక చక్రదీపత్యంగా పరిపాలిస్తూ.. అత్యధిక రాష్ట్రాలలో బిజెపి పరిపాలన కొనసాగిస్తున్నది. ఆ దిశలోనే తెలంగాణ రాష్ట్రాన్ని కైవసం చేసుకుని, బిజెపి కాషాయ జెండా ఎగురవేయడానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఈటలను ఎంపిక చేయడం రాజకీయాలలో మరో సరికొత్త ఎత్తుగడ. ఈటల రాజేందర్‌కు రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులంతా ఎలాంటి అరమరకలు లేకుండా సహకరిస్తే.. రాష్ట్రంలో రానున్న కాలంలో బిజెపి పార్టీ రాష్ట్ర పగ్గాలు పట్టడానికి ఇక నల్లేరుపై నడకేనని రాజకీయ విశ్లేషకులు, మేధావివర్గాలు వాపోతున్నారు.

# నిందితులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి

## జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత , నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు.కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలం ను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. సాక్షులను,బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని, బాధితులకు, సాక్షుల కు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని అన్నారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పి పి ల యొక్క సలహాలు సూచనలు స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు.ఈ సమావేశం లో డి సి ఆర్ బి ఎస్ బి,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ , రఫీక్ ఖాన్ , సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# పోరుకు బీసీ సంఘాలు సన్నద్ధం

## 42 శాతం రిజర్వేషన్లు అమలుకు డిమాండ్

**ప్రభాతవార్త పెద్దపల్లి బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలకు సిద్ధమవు తున్నాయి. నెల రోజుల్లో గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఎన్నికల అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్లకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయి. పలువురు రాజకీయ నాయకులు కలిసినచోట రిజర్వేషన్ల గురించి చర్చించుకోవడం జరుగుతుంది. సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు రిజర్వేషన్లు నిర్ణయించే అంశంపై గత నాలుగైదు రోజులుగా రాజకీయ పార్టీ నాయకుల్లో చర్చలు మొదలయ్యాయి. ఒకవైపు స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో బీసీ సంఘాలు మాత్రం 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలు ఎన్నికల్లో అమలు చేసి తీరాల్సిందేనని పట్టుపడుతున్నాయి. అమలు చేయకపోతే ఎన్నికలను జరగనివ్వమని తమ సత్తా ఏమిటో చూపిస్తామని అంటున్నారు. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు అమలు సాధ్యపడు తుందా అనేది సందేహంగా మారింది. ఈ క్రమంలోనే బీసీ సంఘాలు మాత్రం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తునా న్నయి. లేనిపక్షంలో స్థానిక సమరంలో బీసీలు ఐక్యత రాగాన్ని ప్రదర్శించి రాజకీయ పక్షాలకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా 50శాతం పైచిలుకు ఉన్న సంగతి తెలిసిందే. ఎంతోకాలంగా రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళనలు చేపట్టారు. గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాలను నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి కూడా తెచ్చారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వము బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆమోదించింది. ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పించే విధంగా శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. కానీ స్థానిక సంస్థల్లో అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంఘాలు అంటున్నాయి. ఈనెల 28న హైదరాబాదులో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించడంతోపాటు ఎన్నికలను జరగనివ్వమని 90 బీసీ కుల సంఘాలు తీర్మానించాయి. ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అనంతరం బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏర్పాటు చేయాలని ఢిల్లీకి పంపి రిజర్వేషన్లు బిల్లుకు ఓకే చెప్పే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు అన్నారు.

రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. అఖిలపక్ష బృందాన్ని వెంటనే ఢిల్లీకి పంపాలని కోరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ విషయంలో చొరవ చూపాలని కోరారు. బిల్లును రాష్ట్రపతికి పంపడంతో పాటు ఓకే అయ్యేవిధంగా చూడాలంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ విషయంలో పూర్తిస్థాయి బాధ్యత వహించాలంటున్నారు. బీసీల ఓట్లతోనే ఎన్నికల్లో గెలుపొంది రాజకీయ పదవులను పొందుతున్నారని బీసీ సంఘాల నేతలు అంటున్నారు. తాము కూడా రాజకీయంగా ఎదగాలని పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని ఈ నేపథ్యంలో చేసిన పోరాట ఫలితంగా 42 శాతం రిజర్వేషన్లు బిల్లు శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో కేంద్రం నుండి కూడా అనుమతి వచ్చేలా చూడాలంటున్నారు.

జరగబోయే ఎన్నికల్లో ఆయా స్థానాల్లో తమకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారము పోటీ చేసి తమ సత్తాను చాటుకునేందుకు బీసీ సంఘాలు నిర్ణయించాయి. రిజర్వేషన్లు అమలు ప్రభుత్వానికి సవాల్ గా మారింది. అమలు చేయకపోతే బీసీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం అభిప్రాయ పడుతుంది. శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆందోళన కూడా చేపట్టారు. రెండు మాసాలు గడిచినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లభించలేదు. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి పంపి రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో కొంతమేరకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో 50శాతం పైచిలుకు కలిగిన బీసీ జనాభాకు సంబంధించి రిజర్వేషన్లు అమలు చేయకపోతే ప్రయోజనం ఉండదు. వారంతా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే అవకాశం ఉంటుంది.

## దివ్యాంగుల ఉచిత ఉపకరణాల దరఖాస్తు గడువు జులై 5 వరకు పెంపు

దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు, వ్యాపార వాహనాలు, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్, వీల్ చైర్లు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
రాష్ట్రంలో దివ్యాంగులకు ఉచితంగా అందించే ఉపకరణాల కోసం దరఖాస్తు దాఖలు చేసుకునేందుకు గడువు జులై 5 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి డా బోనగిరి నరేష్ తెలిపారు. దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు, వ్యాపార వాహనాలు, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్, వీల్‌ఛైర్లు తదితర ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగ అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జులై 5 వరకు దరఖాస్తు గడువు పెంచామని, అర్హులైనవారు టీజీఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు

## బహుజన రాజ్యస్థాపనే ధ్యేయంగా ముందుకు సాగాలి

*నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త*
తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన లక్ష్యముగా ముందుకు సాగాలని బహుజన రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను సాంబయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో బహుజన రాజ్యాధికార పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీరాముల పైడి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధిగా రాజకీయ బానిసలుగా అవమానాలకు అణిచివేతలకు గురవుతున్న బహుజన వర్గాల ప్రజలకు రాజకీయ విముక్తి రాజ్యాధికారం అందించడమే లక్ష్యంతో బహుజన మహనీయుల ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లి పాలకుల పరిపాలన వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బహుజన ప్రజలను పాలకులుగా తయారు చేయడం కోసం బహుజన రాజ్యాధికార పార్టీ ముందుకు వచ్చిందని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవారు ఉపాధి ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు సాధించే దిశగా బహుజన రాజ్యాధికార పార్టీ బహుజన వర్గాల ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారముతో పాటు రాజ్యాధికారమే లక్ష్యముగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిస్తూ ముఖ్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు బహుజన మహనీయుల ఆశయాలను బహుజన రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతూ బహుజన రాజ్యాధికార పార్టీలో ప్రతి ఒక్కరు రాజకీయ నాయకులుగా తయారు కావాలని ఆదిశగా పనిచేసూ రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పిస్తూ పార్టీ నిర్మాణానికి తోడ్పాలని కోరారు.

## కార్మిక దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 29, ప్రభాత వార్త*
:కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసం హరణ కోసం జూలై 9 న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుంద ని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యు లు దుగ్గి బ్రహ్మం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ లు అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ పట్టణ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం కొప్పుల నాగమ్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ కేంద్రం లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల లో ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిస్తూ ప్రైవే టు రంగం చేతుల్లో పెట్టి ఉద్యోగ, కార్మి క వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రూపొందించిన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యో గులు, రైతులు, ప్రజాసంఘాల నాయ కులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తంగెళ్ల. వెంకట చంద్ర, నూకల లక్ష్మీ మ్మనరసమ్మ, సిద్దల వెంకటయ్య, ఆవుల. సైదులు తదితరులు పాల్గొ న్నారు

## సర్దార్ పాపన్న జీవితం అందరికీ ఆదర్శం

*గరిడేపల్లి,జూన్ 29, ప్రభాతవార్త :*



తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహాన్ని సీఐ చరమంద రాజు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో జమీందారు జాగీర్దార్ ఆగడాలను సహించలేక కత్తి పట్టిన సామాన్యుడు బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించ వచ్చని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు.చాకలి మంగలి కుమ్మరి దూదేకుల ఇలా బహుజనుల ను ఏకం చేసి మొగల్ చక్రవర్తి ఔరంగజేబును పరిగెత్తించి గోల్కొండ ఖిల్లా ను ఏడు నెలలు పాలించిన సాహస వీరుడు సర్వాయి పాపన్న మహారాజ్ అన్నారు.కేవలం 12,000 మంది సైన్యంతో గెరిల్లా యుద్ధ నైపుణ్యంతో భువనగిరి కోటను కేంద్రంగా చేసుకొని 30 సంవత్సరాలు పాలించిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని తెలిపారు. దేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పేరు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేటి యువత పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని పాపన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పాపన్న విగ్రహం ఏర్పాటుకి అకుంఠిత దీక్షతో పనిచేసిన యువకులను అభినందించారు.యూత్ ఆధ్వర్యంలో సీఐ చరమంద రాజు ఎస్సై నరేష్ లను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్ , బత్తిని ధర్మయ్య , చామకూరి గురుస్వామి , నేలపట్ల వెంకటేశ్వర్లు , అనంతు చంద్రయ్య చామకూరి అంజి, అనంతు వీరబాబు , మండవ సైదులు, వెంకన్న, బత్తిని శివ, పోలంపల్లి అంజి, ఉపేందర్, మండవ రవికుమార్, అనంతు బిక్షం,బండి తిరపయ్య, బత్తిని గురుస్వామి, చామకూరి మహేష్ పోలంపల్లి హుస్సేన్, చామకూరి వెంకటప్పయ్య, నేలపట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుల నియామకం

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 29, ప్రభాతవార్త :*
జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామ అధ్యక్షుడిగా యరగాని గురు స్వా మిని, పట్టణంలోని14 వార్డు అధ్యక్షుడిగా బండి నాగే శ్వరరావు, 22వ వార్డు యూత్ అధ్యక్షుడిగా గొల్ల గోపు సందీప్ యాదవ్ ను, నియమిస్తూ జాతీ య బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస రావు పట్టణంలోని బీసీ భవన్ లో ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి కేంద్రానికి పంపించిన బీసీ బిల్లుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమో దించాలని, ఆయన ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. హుజూర్ నగ ర్ నియోజక వర్గంలోని అన్ని మండలాల కమిటీ ల నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షు లు బొడ్డు గోవిందరావు, ఉపాధ్య క్షులు చేపూరి నరసింహచారి, నాయకులు పండ్ల హుస్సేన్ గౌడ్, కడియా ల అశోక్, కాసర్ల సతీష్, ఎస్ కే అనీఫ్, కొత్తూరి బ్రహ్మచా రి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, గంజి శివ, కొట్టు శేఖర్, కర్నే కృష్ణ, జ క్కుల వెంకటేశ్వర్లు, మేకల వీర బాబు, సురభి వాణి, లలిత సంగిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొ న్నారు.

## రవి వైద్య చికిత్సకు కాంగ్రెస్ పార్టీ చేయూత

*నేరేడుచర్ల జూన్ 29 ప్రభాతవార్త*
ఇటీవల అనారోగ్య కారణాలతోబ్రేన్ డెడ్ ఐన వేముల రవి కి మండల. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైద్య చికిత్స కోసం 40 వేల రూపాయల నగదు తో పాటు 50 కిలోల బియ్యాన్ని ఆదివారంఅందజేశారు,




## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**చందుర్తి జూన్ 29 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం ఆశీరెడ్డి పల్లి గ్రామంలో 15 రోజుల క్రితం నేరెళ్ల వెంకటి (70) అనే వ్యక్తిని ద్విచక్ర వాహనంతో ఢీకొట్టగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు, గ్రామంలో ఇంటి వద్ద ఉన్న వెంకటిని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పూదూరి భరత్ అనే యువకుడు ద్విచక్ర వాహనంతో బలంగా ఢీకొట్టడంతో వెంకటి తలకు తీవ్ర గాయాలయ్యాయి, అలాగే కాళ్ళు విరిగాయి,భరత్ గ్రామంలో మద్యం సేవిస్తూ, గంజాయి కి అలవాటు పడి ఈ ప్రమాదానికి కారణమైనట్లు గ్రామస్తులు తెలిపారు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టంకు తరలించారు. వెంకటి మరణానికి కారణమైన భరత్ పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు.

## పాత కక్షలతో వ్యక్తిపై కత్తితో దాడి తీవ్ర గాయాలు



### -కరీంనగర్‌కు తరలింపు

**కోరుట్ల, ప్రభాతవార్త :**
పట్టణంలోని తాళ్లచెరువు సమీపంలో గల



గంగపుత్ర సంఘం భవనం వద్ద ఇట్యాల సత్యనారా యణపై ఇల్లుటపు గంగ నర్సయ్య పాత కక్షలతో కత్తితో దాడి చేసిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం ఇట్యాల సత్యనారాయణ, ఇల్లుటపు గంగ నర్సయ్య కు గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఇద్దరు మధ్య మరో మారు వాగ్వాదం నెలకొంది. ఇట్టి విషయాన్ని ఇట్యాల సత్యనారాయణ, గంగ నరసయ్య భార్యకు తెలిపారు. మన మధ్య జరిగిన గొడవను తన భార్యకు ఎందుకు చెప్పావంటూ ఆదివారం సాయంత్రం కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణ పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## అందని ద్రాక్షల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

*గరిడేపల్లి, జూన్ 29, ప్రభాతవార్త:*
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదా రులకు అందని ద్రాక్షగానే మారిందని సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ అన్నారు. ఆదివారం అబ్బిరెడ్డి గూడెంలో వ్యవసాయ కార్మికుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలే తప్ప ఫలాలు మాత్రం అందడం లేదన్నారు. మండలానికి ఒక గ్రామం దత్తత పేరుతో తీసుకొని ఒక్క శాతం కూడా అమలు చేయటం లేదని ఆరోపించారు. అర్హుల జాబితా పేరుతో హడావుడి చేసి అటకెక్కించిందన్నారు. భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పెట్టిందని 17 నెలలు అవుతున్న ఉసే లేదని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ, వ్యవసాయ కార్మికులను మాత్రం నిరక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కమ్యూనిస్టు బలహీనంగా ఉండటం వల్ల పాలక పార్టీలు తమ ఇష్టానుసారం చేస్తున్నాయన్నారు.పార్లమెంట్ ,అసెంబ్లీ లలో కార్మికులు రైతుల విషయాలపై చర్చించే ప్రజాప్రతినిధులు కరువయారని,కమ్యూనిస్టు బలంగా ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కి మద్దతుగా నిలవండి
అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తాము
ములుగు నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతాము
ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులువంగ.రవియాదవ్



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు దనసరి. అనసూయ( సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ గారి సూచనలమేరకు ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం కాగా వంగ.రవి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉచిత బస్సు,500 గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ, రైతు భరోసా,పేద ప్రజలకు అందుబాటులో భూ భారతి చట్టం,200 యూనిట్ల కరెంటు ఫ్రీ లాంటి అనేక పథకాలను అమలుచేసింది.కావున ఈ మన ప్రజా ప్రభుత్వంలో రాబోయే స్థానిక ఎన్నికలు(వార్డు మెంబర్ నుంచి జిల్లా చైర్ పర్సన్ వరకు)స్థానిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుతవ్వాన్ని ఆశీర్వదించి,అండగా నిలబడి గెలిపించాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ.రవి యాదవ్ గారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యాసం రవికుమార్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కుబుద్దీన్, ములుగు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ షకిల్, ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి లావుడియా రమేష్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు జాఫర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, బీసీ సెల్ జిల్లా నాయకులు ఓజ్జల కుమార్, పట్టణ అధికార ప్రతినిధి గుంటోజు నిరంజన్ చారి, మైనార్టీ సెల్ పట్టణ నాయకులు సలీం, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొత్తకొండ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోకిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.

నేడు జిల్లా కేంద్రంలో జరిగేఉద్యమకారుల శాంతియుత దీక్షలను జయప్రదం చేయాలి.
తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం
ఉమ్మడి జిల్లా కో కన్వీనర్. కందిగట్ల జయ



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ,నేడు జిల్లా కేంద్రాల్లో ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతియుత దీక్షల ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందిగట్ల జయ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమ కారుల మహిళా విభాగం మండలం సమావేశం మండల అధ్యక్షురాలు యాస కళమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందిగట్ల జయ హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులు ఎన్నో వ్యయ ప్రయాసలు, కష్టనష్టములకు ఓర్చుకొని చేసిన అనేక ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రము సాధించుకున్నామని అన్నారు. ఎందరో ఉద్యమ కారులు ఆర్థికంగా ఆరోగ్యంగా కుటుంబ పరంగా నష్టపోవారు ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ప్రభుత్వము కూడా వీరిని ఆదుకోలేదని పేర్కొన్నారు.రోజుల తరబడి నెలల తరబడి సంవత్స రాల తరబడి ఉద్యమంలో వెనుకడుగు వేయకుండా రాష్ట్రాన్ని సాధించే వరకు పోరాడి సాధించుకుందామని అన్నారు. ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానుఫస్ట్ లో పెట్టిన ప్రకారము ప్రతి ఉద్యమకారులకి నెలకు 25 వేల రూపాయల పెన్షన్ మరియు 250 గజాల ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు.ఉచిత బస్సు ప్రయాణం హెల్త్ కార్డులు మంజూరి చేస్తామన్నారు. పైన పేర్కొన్న హామీలను విడతల వారీగా అమలు పరచాలని రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరడమైనది. ఉద్యమకారుల హామీలను అమలు పరచాలని 30 వ తారీకు జరగబోయే శాంతియుత దీక్ష కు మద్దతుగా అందరూ ఉద్యమకారులు ములుగు జిల్లా కేంద్రంలో హాజరు కాగలరని దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశమునకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి సంధ్య, ఉద్యమకారుల రాష్ట్ర మహిళా విభాగం కోకన్వీనర్ యాస పూలమ్మ , జిల్లా అధ్యక్షురాలు బత్తుల రాణి మరియు మండల ఉపాధ్యక్షురాలు యానాల ఉపేంద్ర, కార్యదర్శి సామ సమ్మక్క, కోశాధికారి సామ సరోజిని పిట్టల గీత రేగుల మల్లమ్మ పిట్టల భాగ్యలక్మ నిమ్మల సుహాసిని దేవరపల్లి శకుంతల కొండి సుజాత తుక్కాని సుగుణ మరియు తెలంగాణ ఉద్యమ కారుల సీనియర్ నాయకులు పెండెం హేమాద్రి, కొండి రమేష్ హాజరైనారు.

# నేటి ఉద్యమకారుల దీక్షను జయప్రదం చేయండి

టి యు ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చంటి.భద్రయ్య.



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణా ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాంతి యుత నిరాహారదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు పిలుపు మేరకు ములుగు జిల్లా కేంద్రంలోనీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష కార్యక్రమాన్ని జిల్లాలోని పది మండలాలకు చెందిన ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారుల కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఉద్యమ కారుడికి ఎలాంటి షరతులు లేకుండా 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు, 25000 పెన్షన్ స్కీమ్, ప్రత్యేక కార్పొరేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు. .ప్రభుత్వ మెడలు వంచైన సరే హామీలను నెరవేర్చుకునే వరకు ఉద్యమ కారుల పోరాటం ఆగదని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు

**ఏటూరు నాగారంజూన్ 29 ప్రభాత వార్త:** రోడ్డు ప్రమాదాల నివారణ కు ఏటూరు నాగరం పోలీసు లు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జాతీయ



రహదారి కి ఇరువైపులా ఉన్నటువంటి ముల్లపొదలను జెసిబి సహాయం తో ఆదివారం తొలగించారు రోడ్డు ప్రమాదాల నివారణ నేపథ్యం లో, వాహన దారుల భద్రత కోసం,.ఎస్ఐ ఎన్. రాజకుమార్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఏటూరు నాగారం నుండి ముళ్లకట్ట బ్రిడ్జి వరకు జాతీయ రహదారి పక్కన పెరిగి ఉన్న ముళ్లపొదలను జెసిబి సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనదారులకు వీక్షణానికి అంతరాయం కలిగించే విధంగా ముళ్లపోదలు పెరిగి ఉన్నాయని ఇవి రాత్రి వేళల్లో ప్రయాణించే వాహన దారులకు ప్రమాదకరంగా మారుతున్నాయని, గతంలో కొన్ని ప్రమాదాలు జరిగినందున సమస్యను గుర్తించి వెంటనే చర్యలు ప్రారంభించాం అని తెలిపారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సి న అవసరం ఎంతో ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుళ్లు సుధాకర్, గోపి, విక్రమ్ లు పాల్గొన్నారు.




# జాతీయ పసుపు బోర్డ్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవానికి బయలుదేరిన బీజేపి నాయకులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




నిజామాబాద్ పార్లమెంటులో జాతీయ పసుపు బోర్డుప్రధాన కార్యాలయం ప్రారంభోత్స వానికి బిజెపి నాయకులు తరలి వెళ్లారు. పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమిత్షా విచ్చేసిపసుపు రైతుల 40 సంవత్సరాల కలను సాకారం చేసే దిశగాజాతీయ పసుపు బోర్డ్ ప్రధాన కార్యాలయం ప్రారంభించి, రైతుల మహా సమ్మేళనంలో ప్రసంగిస్తారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సి పల్ కౌన్సి లర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, పద్మశాలి యువత అధ్యక్షులుజక్కుల ప్రవీణ్ కుమార్,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుకటకం వినయ్, రంజిత్ రావు, మచ్చ హరికృష్ణ, చిట్యాల రవి, గుండేటి సాయికుమార్, వాసాల నవీన్, రుద్ర విగ్నేష్,పిల్లమరి నరేష్, చౌల అఖిల్, మిట్టపెల్లి రవి, గుడ్ల సూరజ్, గాజెంగి మనీష్, కస్తూరి కళాధర్, సొన్నాయిల సురేష్, గొడికే సుమన్, జిల్ల ఉదయ్, మహేందర్ ,హన్మండ్లువెంకటసాయి, మిట్టపల్లి శ్రీకాంత్, ఇల్లుటపు రాహుల్, కొక్కుల వసంత్, కోడూరి తరుణ్ ,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం సత్తా చాటాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

రాబోయే స్థానిక సంస్థల, మున్సి పల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సత్తా చాటాలని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, కోరుట్ల మున్సి పల్ కౌన్సిల్ పై పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు.స్థానిక సంస్థల, మున్సి పల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామన్నారు. గడిచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష ్యంగా తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎం పార్టీలో సుమారు 250 మందికి పైగా చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సి లర్ రేష్మ ఫర్జీన్, కార్యదర్శి వాజిద్, నాయకులు హాఫీజ్ ఖురేషీ, రహీం, అఖీల్ మెట్ పల్లి, ఇమ్రాన్ పెద్దపల్లి, రజియుద్దీన్ జగిత్యాల, సురేష్, కరీం, పార్టీలో చేరినవారు ఎస్ఎంసి మాజీ చైర్మన్లు చాంద్ పాషా, నాజీరా నిషాత్, మోలాన సులేమాన్ ఖాస్మి, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మార్పు కోసం ముందంజ వేయాలి

## విద్యార్థుల సర్టిఫికెట్ వేడుకలో డాక్టర్ రజినీ దేవి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

చేతన సైకాలజి లెర్నింగ్ సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిలింగ్ విద్యార్థుల సర్టిఫికెట్ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ కరీంనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజినీ దేవి కౌన్సిలింగ్ సైకాలజీ అనేది కేవలం ఒక సబ్జెక్ట్ మాత్రమే కాదు, ఇది మనిషి మనసును అర్థం చేసుకునే కళ అని అన్నారు. డా రజినీ దేవి చేతన సైకాలజీ లెర్నింగ్ సెంటర్ నిర్వహించిన కౌన్సిలింగ్ సైకాలజీ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ముకరంపురలోని అపూర్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా రజినీ దేవి మాట్లాడుతూ ఈ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు భవిష్యత్తులో వ్యక్తిగతంగానే కాక సమాజంలో కూడా మార్పు తీసుకువచ్చే మార్గదర్శులుగా ఎదగాలి. మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచే బాధ్యత ఇప్పుడు మీ భుజాలపై ఉంది అని తెలిపారు. ఈ సందర్భంగా చేతన సైకాలజీ లెర్నింగ్ సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ అట్ల



శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత సైకాలజీ కౌన్సిలింగ్ కోర్సులో 90 మంది నమోదు చేసుకోగా 37 మంది ఉత్తీర్ణులైనట్టుగా వీరికి సర్టిఫికెట్లను అందజేసినట్లు తెలిపారు. అనంతరం సైకాలజీ విద్యార్థులు డాక్టర్ రజినీ దేవిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేశబోయిన దివ్యభారతి, చొప్పదండి హరిత, పస్ల భవాని, ఒరగంటి స్వప్న, మునిగంటి సతీష్, సత్యానందం, పీక రాకేష్, గుండాల రామకృష్ణ, నకిడి ప్రదీప్, వై రమేష్ తదితరులు హాజరయ్యారు.

# చలో నిజామాబాద్ కిసాన్ సమ్మేళనం

## అమిత్ షా పర్యటనను విజయవంతం చేయడానికి తరలిన బీర్ పూర్ బీజేపీ మండల కార్యకర్తలు

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో బిజేపి మండల అధ్యక్షులు అడేపు నర్సయ్య ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో జరగబోయే అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాడానికి మండలం లోని కార్యకర్తలు రైతులతో కలిసి వెళ్ళినారు.. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈ రోజున కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా వస్తున్నారని ప్రారంభం అనంతరం పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్లో రైతు సమ్మేళనం బహిరంగ సభల్లో పాల్గొంటారని, మండలంలోని రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాడానికి తరలి వెలుతున్నం అని 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఇందూరు పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డి, కి బీర్పూర్ మండల ప్రజలు రైతులు కార్యకర్తల పక్షాన ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇన్చార్జి పాత రమేష్, ఘర్శకుర్తి రమేష్, శ్రీనివాస్,సీపతి రమేష్, భూపతి నరసింగం,మామిడిపల్లి లింగన్న, బండారి రవి, శీలం భూమేష్,బద్దెల గంగారాజం,మరియువివిధ గ్రామాల రైతులు వివిధ మోర్చల నాయకులు,కార్యకర్తలు ,నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు రక్షణ కోసం డ్రగ్స్,మద్యం వ్యతిరేక అవగాహన

## ప్రచారం ప్రారంభించిన ఎస్ఐఓ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు, స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఎస్ ఐ ఓ జగిత్యాల్ యూనిట్"భవిష్యత్ రక్షణ – డ్రగ్స్ మరియు మద్యం వ్యసనం పై అవగాహన కార్యక్రమం" అనే ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచార భాగంగా, ఎస్ఐఓ ప్రతినిధులు ఆదివారం టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ ను కలసి, ఈ ప్రచారం యొక్క ఉద్దేశ్యాలు ప్రాముఖ్యతను వివరించారు. యువతలో మత్తుపదార్థాలు మరియు మద్యం వినియోగం అనేది వేగంగా పెరుగుతున్న ఒక పెద్ద సామాజిక సమస్యగా మారింది అన్నారు ఈ ప్రచారం ద్వారా, విద్యార్థులు మరియు యువతకు మత్తు వ్యసనాల వల్ల కలిగే శారీరక, మానసిక, మరియు సామాజిక పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నారు. సదస్సులు, చర్చా కార్యక్రమాలు మరియు కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా సమస్యల మూలకారణాలను వెలికితీసి, విలువల ఆధారంగా పరిష్కారాలను అందిస్తున్నారు. ఈ సమావేశంలో అఫ్రోజ్, ఎస్ ఐ ఓ తెలంగాణ అసిస్టెంట్ సెక్రటరీగా, ఖతీబ్ ఉల్ హక్, ఎస్ఐఓ జగిత్యాల్ యూనిట్ సెక్రటరీగా పాల్గొన్నారు. అలాగే ఇతర యూనిట్ సభ్యులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ ఐ ఓ లక్ష్యం – విలువలతో కూడిన, బాధ్యతాయుతమైన యువతను తీర్చిదిద్దడం, వారు సమాజంలో సానుకూలంగా మార్పు తీసుకురావడమే ఎస్ఐఓ లక్ష్యమని పేర్కొన్నారు

## నిబంధనలు విరుద్ధంగా ఫెస్టిసైడ్స్ అమ్మితే చర్యలు తప్పవు

*పర్వతగిరి, జూన్ 29, ప్రభాతవార్త*

నిబంధనలకు విరుద్ధంగా ఫెస్టిసైడ్స్ అమ్మితే చర్యలు తప్పవని పర్వతగిరి సర్కిల్ ఎస్ఐలు బి.ప్రవీణ్, ఎల్.నరేష్, శ్రీనివాస్‌లు హెచ్చరించారు. ఆదివారం పర్వతగిరి మండలంలో గల ఫర్టిలైజర్స్ షాప్స్‌లో సిఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా సోమారంలో గల గుంటూరుపల్లెలోని వెంకటేశ్వర ఫర్టిలైజర్స్‌లో కాలం చెల్లిన సీడ్స్, ఫెస్టిసైడ్స్ సుమారు మూడు లక్షల 50 వేల విలువైనవి లభ్యమైనట్లు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను విక్రయించాలని, అక్రమంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.




## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



సూర్య భగవానుని విశిష్టత ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారుయింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టి గట్టు రాజేందర్, శ్రీధర్, రాజేష్ అర్చకులు చిలక ముక్కు విష్ణు పాల్గొన్నారు.

## అఖిల్ భారతీయ శైక్షిక్ మహసంఘ్ సమావేశంలో తపస్ ప్రతినిధి గా పాల్గొన్న కొల్వాయి ఉపాధ్యాయుడు

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి హై స్కూల్ లో సాంఘిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు వోడ్నాల రాజ శేఖర్ గుజరాత్‌లోని అహ్మదాబాద్ లో అఖిల్ భారతీయ సైక్సిక్ మహాసంగ్ (ఏబిఆర్ఎస్ ఎం)నిర్వహిస్తున్న హమారా విద్యాలయ హమారా తీర్త్ కార్యశాల అనే కార్యక్రమానికి, తెలంగాణ రాష్ట్రం నుండి తపస్ ప్రతినిధిగా ,తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఉన్నటువంటి రాజశేఖర్ పాల్గొన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దాల,ని నైతిక విలువలతో కూడిన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ,పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల, పూర్వ విద్యార్థుల, స్థానిక ప్రజల సహకారం తీసుకోవాలని, పాఠశాల మరియు విద్యార్థుల పురోభివృద్ధికి పూర్తి సమయాన్ని ఉపాధ్యాయులు కేటాయించాలని,ప్రతి పాఠశాలను ఆదర్శ విద్యాల యాలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో, నిర్వహించడం జరిగిందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ సమావేశంలో ఏబిఆర్ఎస్ఎం జాతీయ అధ్యక్షులు నారాయణ లాల్ గుప్తా, సంఘటన మంత్రి మహేంద్ర కపూర్ ఉపాధ్యక్షులు మహేంద్ర కుమార్ జీ మరియు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నాట్టు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వికేపీ భవన్లో ఆదివారంపదవ తరగతి 2003 2004 సిద్దార్థ్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఒకరికొకరు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రవీందర్ రావు, శ్రీధర్ రావు, ఉపాధ్యాయులు జగన్ రావు, సతీష్, శ్రీనివాస చారి, సతీష్, అశోక్ గంగాధర్, ప్రభాకర్, అనిల్, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు



## కలకోవలో నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన



*మునగాల జూన్ 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కలకోవ లో నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన ను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల .నాగరాజు మాదిగ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ, ఇచ్చిన కార్యచరణలో భాగంగా జూలై 7న ఎమ్మార్పీఎస్31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయడంలో భాగంగా ఆదివారం కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జండా దిమ్మెలనునిర్మించుకొని ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలనికోరారు .ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాతకోట్ల .బాలయ్య మాదిగ మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, కుడుముల వీరయ్య, మాతంగి ఏసుబాబు, చిర్రా అంజయ్య, మంద రాజేష్, పాతకోట్ల సురేష్, మునగలేటి .వెంకటేశ్వర్లు, చిర్రా. వీరబాబు, పాతకోట్ల .గోవర్ధన్, చీర్ర .వంశీ, గద్దల.గిరి, కన్నెకంటి. ఉప్పలయ్య, చిర్రా వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి



*కోదాడ జూన్ 29, ప్రభాతవార్త :*

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలో 8వ వార్డు నందు 6 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక బద్ధంగా జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల విజ్ఞప్తి తో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకం జాప్యం జరిగినట్లయితే తనని నేరుగా కలవాలని కోరారు. అనంతరం ఉత్తమ్ పద్మావతి నగర్ కాలనీలో పార్కును, సెగ్రిగేషన్ డంపింగ్ యార్డ్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ మ్నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు తునం కృష్ణ, రామినేని శ్రీనివాసరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థిని పరామర్శించిన బ్రదర్ దానియేల్

*మఠంపల్లి. జూన్ 29 ప్రభాతవార్త.*

జీవితం ఎలాంటి స్థితిని ఇచ్చిన అంగీకరించి ముందుకు సాగుతూ జీవితంలో గెలవాలి అని వివేకవర్ధిని పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు బ్రదర్ దానియేలు అన్నారు. 198788 సంవత్సరంలో వివిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి పోతబత్తిని శ్రీనివాస్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కాలు కోల్పోవడంతో విషయం తెలుసుకున్న బ్రదర్ దానియల్ శ్రీనివాసును పరామర్శించి అతనిలో మనోధైర్యాన్ని నింపాడు ఆత్మస్థైర్యం కోల్పోరాదని తదుపరి జీవితాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని శిష్యుడికి మనోబలాన్ని ఇచ్చారు ఎన్నో సంవత్సరాల క్రితం తన వద్ద చదువుకున్న శిష్యుణ్ణి గుర్తుపెట్టుకుని తనని పరామర్శించడానికి వచ్చిన ప్రధానోపాధ్యాయుని చూసి శ్రీనివాస్ బావుద్వేగాని కి గురయ్యాడు

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం



*నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టారు. మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచార నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. అవగాహన కల్పించారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. అదేవిధంగా ఫ్లెక్సీ చేత పట్టుకొని విచిత్ర వేషాధారణతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలను దరిచేరనీయవద్దన్నారు. ఉపాధ్యాయుడు ప్రభాకర్ చేస్తున్న ప్రచారం అభినందనీయమన్నారు. అందరి సహకారంతో గ్రామాల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



*మునగాల జూన్ 29 ప్రభాతవార్త*

దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని హమాలీ వర్కర్స్ పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది .వేంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఆదివారం మునగాల మండలం హమాలీ కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్ కోడులను తేవడం వల్ల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను మరింత కట్టు బానిసలుగా చేస్తున్నారని అన్నారు .దేశం లో ఎగుమతి దిగుమతి చేసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేక పోవడం అన్యాయమన్నారు. హమాలీ పని చేస్తున్న హమాలీ కార్మికులకు నడుములు వంచి, బరువులు మోసి పని చేయడం వల్ల మోకాళ్ల నొప్పులు, గుండె జబ్బులు, టిబి జబ్బులు వచ్చి ముప్పై ఏండ్ల కు వృద్ధాప్యం లోకి వస్తూ చనిపోతున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జులై 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె లో అన్నీ రంగాల లో పని చేసే కార్మికులు అసంగిటిత రంగ కార్మికులు, ప్రభుత్వ సెక్టార్ లో పని చేసే ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశం లో సీఐటీయూ మునగాల మండల కన్వీనర్ బచ్చలకూరి .స్వరాజ్యం, హమాలీ యూనియన్ అధ్యక్షుడు మైసయ్య గౌడ్, అంజయ్య, మురళి, సైదులు సాలయ్య, జంబయ్య, వీరన్న, జానయ్య, మోహన్, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి

*నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:*

ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. సాగర్ ఎడమ కాలువపై నిర్మించిన పథకాలన్నీ నిర్వహించే బాధ్యత ప్రభుత్వం చేపట్టాలన్నారు. రైతులు నిర్వహించలేని పరిస్థితి నెలకొందన్నారు. లిఫ్ట్ లన్ని పూర్తిస్థాయిలో నడిచేలా నిర్దేశించిన ఎకరాలకు నీరందేలా చూడాలన్నారు. ఎత్తిపోతల పథకాల కింద నిర్దేశించిన ఎకరాలకు నీరంధక వందలాది ఎకరాలు భీళ్లుగా ఉన్నాయన్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వము తెచ్చిన నాలుగు లేబర్ కోడు లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. లేబర్ కోడ్ లతో నష్టం జరుగుతుందన్నారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9 న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

## ద్విచక్ర వాహనం పై నుండి జారిపడి మహిళా మృతి

*చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన చింత కింది రాజమణి (55) అనే మహిళ ద్విచక్ర వాహనం పై నుండి పడి ఆదివారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాజమణి ఈనెల 27న వ్యక్తిగత పనుల నిమిత్తం రేగొండ మండలం కాకర్ల పల్లె కు వెళుతున్నట్లు చెప్పారు. తిరుమలాపురం గ్రామ శివారులో ద్విచక్ర వాహనానికి పంది అడ్డు వచ్చినట్లు చెప్పారు. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన రాజమణి ద్విచక్ర వాహనంపై నుండి జారి పడడంతో తీవ్ర గాయాలు అయినట్లు చెప్పారు. మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సలహా మేరకు హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గ మధ్యలో రాజమణి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతురాలికి భర్త రవీందర్ ఉన్నారు.

## మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలుగా గోలి లావణ్య ఎన్నిక

*భూపాలపల్లి, జూన్ 29, ప్రభాతవార్త*



భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) జిల్లా నిర్మాణ మహాసభ లో జిల్లా అధ్యక్షురాలు గా లావణ్య ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర సమితి సభ్యురాలు కోరిమి సుగుణ తెలిపారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా నిర్మాణ సభలో మహిళలు ఎదురుకుంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించు కున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గోలి లావణ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు 2500 రూపాయల కేటాయిస్తామని చెప్పి ఆ హామిని నిలుపుకోలేదని తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన భారత జాతీయ మహిళా సమైక్య నాయకత్వానికి, సిపిఐ పార్టీ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ మహిళా సమాఖ్య అభివృద్ధి కోసం పాటుపడతానని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాటాల నిర్వహిస్తామని గోలి లావణ్య తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులు...!?

*చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త:*

మండలంలో నీ ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ కొమ్ము కాస్తూ వత్తాసు పలుకుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇస్తున్న మామూళ్ల మత్తుకు దాసోహం అంటున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపణలు గుర్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులను ఆకర్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. గతంలో ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులు మోకాలు ఒడ్డు తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థుల పేర్లను డైస్ తొలగించాలని , పలుమార్లు విజ్ఞప్తి చేసిన అధికారుల నుండి స్పందన లేకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా అధికారులు స్పందించి , ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకొని , బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు సహకరించాలని విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు.

## పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహన సదస్సులు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

జూలై 1 నుంచి 5 వరకు పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ప్రకటనలో తెలిపారు.గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం క్రింద సిరిసిల్ల జిల్లాలో వీర్నపల్లి మండలములో మద్దిమళ్ళ గర్జనపల్లి గ్రామాలు , రుద్రంగి మండలములో మానాల గ్రామాన్ని ఎంపిక చేశామని అన్నారు. గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం పై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డు ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి. యం. కిసాన్, జన ధన అకౌంట్, జాబ్ కార్డ్, కులము సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ కవరేజ్ మొదలగు అర్హులకు అందించడం జరుగుతుందని అన్నారు . గిరిజన ప్రజలందరూ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

జులై 9 వ తారీఖున దేశ వ్యాప్తంగా జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని జిల్లా బాధ్యులు మీసం లక్ష్మణ్ పిలుపునిచ్చారు.మండల కేంద్రములో ఆదివారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, జీతాలు చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలను పెంచి విద్యార్థుల మెస్ చార్జీలు పెంచకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కల్పించాలని, 60 సంవత్సరాలు దాటిన కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ గా 4 లక్షలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మమత, లత దేవక్క, బాలమణి,రజిత, సంతోష,మంజుల, సుశీల, రాజవ్వ, లక్ష్మి మ్మ,నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.



## రేపాకలో పోచమ్మ బోనాల జాతర



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని రేపాక గ్రామములో రెడ్డి కులస్తులు ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామదేవత అయిన పోచమ్మ తల్లి కి డప్పు చప్పులతో మహిళలు,యువకులు నృత్యాల కేరింతల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. గ్రామ పురవీధుల గుండ తిరుగుతూ వెళ్లి మహిళలు అమ్మవార్లకు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో తులతూగాలని, పిల్లాపాపలు చల్లగా ఉండాలని, వర్షాలు సకాలంలో కురిసి రైతులను ఆదుకోవాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు రొండ్ల రామలింగా రెడ్డి,కార్యవర్గ సభ్యులు మాధవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వాడే లక్ష్మారెడ్డి,భూపతి రెడ్డి,కిష్టారెడ్డి,ముత్యంరెడ్డి,ఎల్లారెడ్డి,లింగారెడ్డి, రాంరెడ్డి,మధుసూదన్ రెడ్డి, రాజిరెడ్డి తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

జూన్ 29. ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:30 06 2025 సోమవారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనువకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్నెం, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనువకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రారంభమైన మొహరం పండుగ



వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలంలో శుక్రవారం రోజు నుండి మొహరం పండుగ ప్రారంభం అయినట్టు తెలియజేస్తూ మొహరం పండుగ సందర్భంగా మసిద్ లో పీరిలను నిలబెట్టడం జరిగిందాని మొల్లసాబ్ హైమద్ ఉస్సేన్ తెలిపారు

## పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తండ బాట

రాయపర్తి ప్రభాత వార్త జూన్ 29

తండా బాట కార్యక్రమం లో భాగంగా గడప గడప కు బీఆర్ఎస్ పార్టీ!!! వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలోతండా బాట కార్యక్రమం లో భాగంగా గడప గడప కు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు పలు బాధిత కుటుంబలు అయిన 1) బానోత్ దేశ్య 2) బానోత్ మంజుల 3) బానోత్ స్వాల్లీ,4) గుగులోత్ ద్వాలి 5) గుగులోత్ పిక్లీ 6) బానోత్ లఖ్య 7) మునవత్ భాస్కర్ 8) మునవత్ సోని 9) మునవత్ లలిత 10) మునవత్ కవిత 11) మునవత్ పూరి 12) గుగులోత్ కేవ్లా 13) మునవత్ బీకు కుటుంబ సభ్యులను పరామర్శించి, శ్రీశ్రీ ఫౌండేషన్శ్రీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన. శ్రీశ్రీ ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారుఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, శ్రీశ్రీ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు ..బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్ రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, పార్టీ ముఖ్య నాయకులు భాషబోయిన సుధాకర్, కంది ప్రభాకర్, కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణ రావు, పెరటి యాదవ రెడ్డి, ఎండీ యూనఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, చందు లక్ష్మన్ ఐత జంపి, పిరని రాజు,స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మునవత్ నారాయణ, హలవత్ రమేష్ మాజీ సర్పంచ్ మూడు రవీందర్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

## ఘనంగా ఆషాఢ మాస బోనాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆషాడం మాస పర్వదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారము శ్రీశ్రీశ్రీ వరలక్ష్మి మ్మ మహాలక్ష్మి మ్మ సమేత మహంకాళి అమ్మవారి బోనాలు వైభవంగా జరిగాయి. అమ్మవారి ప్రతిష్ఠ అనంతరం గ్రామంలోని విశ్వకర్మ, వైశ్య, బ్రాహ్మణ సంఘం సంయుక్తంగా బోనాలతో తరలివెళ్లి మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మండల కేంద్రంలో ప్రారంభమైన ఈ మహంకాలమ్మ బోనాల జాతర ఈ మాసాంతం కొనసాగనున్నాయి. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపుతో తరలి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## యాదవ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సోమవారం జరిగే యాదవ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన యాదవ ఆత్మగౌరవ సభకు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యాదవులకు వెంటనే మంత్రివర్గంలో స్థానం కల్పించియాదవుల జనాబా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవులను భర్తీ చేయా లన్నారు.రెండవ దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టియాదవ కార్పొరేషన్ కు రూ. పదివేల కోట్లు కేటాయించాలన్నారు.స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయాలనే డిమాండ్లతో తలపెట్టిన సభకు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున యాదవ కులస్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా పుష్పలత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్షురాలుగా తీగల పుష్పలత ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం గ్రామ మాజీ ఎంపీటీసీగా పని చేసిన పుష్పలత ప్రజలకు చేసిన సేవలకు గుర్తించి పదవి కట్ట బెట్టారు.నర్సక్కపేట గ్రామానికి చెందిన ముత్యం భాగ్యలక్ష్మి మ్మని ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ విద్య, ఉద్యోగాల్లో,రాజకీయాల్లో బీసీ లకు రాజ్యాంగబద్ధమైన హక్కులకోసం బీసీ మహిళలే కీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు గుంటి మహేష్, ప్రధాన కార్యదర్శి బత్తిని స్వామి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగారం కొమురవ్వ, సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్, ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షురాలు బాధ పోచవ్వ పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**గొల్లపల్లి ప్రభాతవార్త :**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటమే ప్రజా ప్రాలన ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 46 మంది లబ్ధిదారులకు మంజూరైన 46 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను, 34 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు బాధపడాల్సిన పనిలేదని రెండో విడతలో అర్హులైన వారికి అందజేస్తామన్నారు. మండలం లోని లోత్తునూర్, ఇశ్రాజపల్లి గ్రామాలకు చెందిన వారు ఇందిరమ్మ ఇండ్లు తక్కువ వచ్చాయని బాధపడవద్దని అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. గృహనిర్మా శాఖతో మాట్లాడి మంజూరు చేపిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహా వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించటం జరుగుతుందని కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ప్రజా పాలన ప్రభుత్వానిదని గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారం లో ఉండి కూడా ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదన్నారు. మాట ఇచ్చిన ప్రకారం రైతు భరోసా ,రుణ మాఫీ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని అన్నారు . ధర్మపురి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే మంత్రి పదవి చేపట్టానని ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ప్రజలకు జవాబు దారీగా వ్యవహరించాలని అవసరాల కోసం వచ్చేవారికి ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా వారి యొక్క పనులు తొందరగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరందన్, ఎంపీడీవో సామ రామిరెడ్డి, ఎంపీవో సురేష్ రెడ్డి, ప్రత్యేక అధికారి కిశోర్ , ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి ,మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్, నాయకులు రావల్లి గంగన్న, కట్ట లక్ష్మణ్ రావు, కాసారపు ప్రవీణ్, సురిగినేని రాజేశ్వరరావు, తడగొండ విజయ్ ,దాసరి తిరుపతి గౌడ్, చిర్ర దిలీప్, అత్తినేని శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొలి విడత ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



యూనివర్సిటీ పీజీ కళాశాలలో పాలీసెట్ 2025 తొలి విడత ధ్రువ పత్రాల పరిశీలన కార్యక్రమం పూర్తయిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రమాకాంత్ తెలిపారు. పాలీసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ హాజరైన విద్యార్థిని విద్యార్థులు తమకు కేటాయించిన లాగిన్ ద్వారా ఆప్షన్స్ ఎంపిక చేసుకోవాలని పాలిసెట్ హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ డి సురేష్ కుమార్ సూచించారు. ఈ తొలి విడత పాలీసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి పీజీ కళాశాలకు గోదావరిఖనిలో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ధ్రువపత్రాల పరిశీలనలో వెరిఫికేషన్ అధికారులు డాక్టర్ రవి, రమేష్ రెడ్డి, ప్రసాద్, అజయ్ కుమార్, యాదయ్య పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల రద్దీ

**ఓదెల, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది జాతర దినం ఆదివారం కావడంతో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో స్వామి వారి దర్శనానికి ఎక్కువ సమయం పట్టింది ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న అని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసారు.

# పసుపు బోర్డ్ ప్రారంభంలో పాల్గొన్న డాక్టర్ రఘు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :**

పసుపు బోర్డ్ ప్రారంభోత్సవం సందర్భంగా హోం శాఖ మంత్రి అమిత్ షా, ఎంపీ అరవింద్‌లను డాక్టర్ రాఘు ఆదివారం ప్రత్యేకంగా కలిసి కోరుట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదములు తెలియ జేస్తూ, కోరుట్ల అభివృద్ధిపై పాలు సూచనలు చేశారు. అనం తరం డాక్టర్ రఘు మాట్లాడుతూ, పసుపు బోర్డు సమస్య 40 సంవత్సరాల నుంచి ఉంది పసుపు రైతులలో ఆందోళన కలిగి స్తుందని రైతులు ఆందోళన చెందారు, నేడు ఆ రైతుల కల లను బిజెపి ప్రభుత్వం నెరవేర్చడంతో



పసుపు రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని తెలిపారు. బిజెపి కార్యకర్తలు ఎంతో ఆనందంతో పసు బోడు కార్యక్రమానికి బయ లుదేరి సభను విజయ వంతం చేశారు అని డాక్టర్ రఘు తెలిపారు. అనంతరం సభ ప్రాంగణానికి బయలు దేరి వెళ్లారు.

## ఘనంగా
# పెద్దమ్మ తల్లి బోనాలు

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ కుల సంఘ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆదివారం రోజున పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తుకొని ముదిరాజ్ సోదర, సోదరీమణులతో కలిసి డప్పు చప్పులతో ఒగ్గు కళాకారుల నృత్యాలతో వైభవంగా ఒక పండుగ వాతావరణంలో పోచమ్మ తల్లి గుడి వద్దకు అధిక సంఖ్యలో భక్తులు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, ముదిరాజ్ కుల సంఘ సభ్యులతోపాటు, జూలపల్లి మండల ప్రజలందరూ, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటతో చల్లగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ నాయకులు, సభ్యులు బొజ్జ కనుకయ్య, చొప్పరి కనుకయ్య, గజ్జెల్ల రాయలింగు, పెసరి లక్ష్మీ నర్సయ్య, చొప్పరి బుచ్చయ్య, పెసరి రాజేశం, పెసరి వెంకటి, పెసరి ఎల్లయ్య, పెసరి లచ్చయ్య, పెసరి సంపత్, బొమ్మనవేని రవి, గజ్జెల భూమయ్య తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, కొండపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

**-ఇంటలిజెన్సీ అడిషినల్ ఎస్పి ఎండి గౌస్ బాబా**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పి ఎండి గౌస్ బాబా అన్నారు. జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని జోనల్ ఇంటలిజెన్సీ కార్యాలయంలో పని చేస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా మాట్లాడుతూ నిత్యం పోలీస్ నిఘా విభాగంలో పని ఒత్తిడితో పని చేసిన సుధాకర్ రెడ్డి శేష జీవితం అంతా కూడా కుటుంబ సభ్యుల మధ్య సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఇక్కడి నుండి బదిలీపై వెళ్లిన హోంగార్డు పి శ్రీనివాస్ ను కూడా అడిషినల్ ఎస్పి గౌస్ బాబా ఘనంగా సన్మానించారు. అనంతరం ఆదనపు ఎస్పి గౌస్ బాబా మాట్లాడుతూ ఏ ఉద్యోగంలోనైనా బదిలీలు సహజమని, కానీ తాను చేసే పనితీరును బట్టి అక్కడి అధికారులు, ప్రజల మనసులో ఉండిపోతారన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి శ్రీనివాస్ పోలీస్ డిపార్ట్మెంట్ లో ఎన్నో విశేష సేవలందించారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ అధికారిజోనల్ ఇన్స్పెక్టర్ బాణాల రాజేందర్, జోనల్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటయ్య, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ వావిలాల గంగాధర్, ఆఫీస్ సిబ్బంది బి వెంకటేశ్వర్లు, మొహమ్మద్ రియాజ్, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ లు, ఫీల్డ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధ్యంతం రమణీయంగా సాగిన పూరీ జగన్నాథ రథయాత్ర

## ◆ హరే కృష్ణ నామ స్మరణతో రథయాత్రలో పాల్గొన్న భక్తులు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పెద్దాపూర్ గ్రామ శివారులో గల ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర అధ్యంతం రమణీయంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర జాతీయ రహదారి వెంట కార్గిల్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు రథయాత్ర నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథ రథయాత్ర పట్టణంలో చేపట్టగా పెద్ద సంఖ్యలో భక్తులు హరే కృష్ణ నామ స్మరణతో మార్మోగింది. ప్రతి ఏటా ఆషాడ మాస శుక్ల పక్ష విదియ నాడు ఈరథయాత్ర ను ప్రారంభించి, తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా జగన్నాథ స్వామి తన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి 12వ శతాబ్దానికి చెందిన ప్రధాన ఆలయం నుండి గండిచా ఆలయానికి యాత్రగా వెళ్తారని, పురాణాల ప్రకారం గండిచా ఆలయం స్వామి వారి జన్మస్థలం గా భక్తులు విశ్వసిస్తారని పేర్కొన్నారు. రథయాత్ర ముందు ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులతో పాటు భక్తులు చేపట్టిన భజనలు, నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ రథయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు నేతృత్వంలో కోరుట్ల సర్కిల్, నియోజకవర్గ





ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, డిస్టిక్ గార్డ్‌తో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ◆ ఎమ్మెల్యే విజయ రమణారావు

## ◆ రేషన్ కార్డుల కోసం పదేళ్లుగా నిరీక్షణ కాంగ్రెస్ తో రేషన్ కార్డుల అందజేత

## ◆ కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**ఓదెల,ప్రభాతవార్త:**





ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఓదెల మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన నూతన రేషన్ కార్డులు 235 మందికి, 27 మంది లబ్ధిదారులకు 27, 03,132రూపాయల కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులు అలాగే 52 మంది లబ్ధిదారులకు 19, 70,500 రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ముందుగా జిలకుంట గ్రామం లో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణా నికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణరావు ఈ సందర్భం గా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చినమాట ప్రకారం రేషన్ కార్డులను అందజేసి నట్లు తెలిపారు.రేషన్ కార్డు ల కోసం 10 ఏండ్లు గా నిరీక్షించిన లబ్ధిదారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్ ప్రజా పాలనలో రేషన్ కార్డులు అందజేయడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు.ఓదెల మండల కేంద్రంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగు తున్నాయి. రైతులు పండించిన ధాన్యం ఆకాల వర్షాలతో తడిసినప్పటికీ ఒక గింజ కటింగ్ లేకుం డా కొనుగోలు చేసి 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేశా మని,సన్నాలకు 500 రూపాయలు బోనస్ ఇచ్చాం అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించా మని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని అలాగే రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ వేస్తున్నామని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతుభరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, సన్నరకం. బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ వథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకురూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ.31, కోట్లు బోనస్ వారం రోజులలో బోనస్ పడతదని గ్రామాల్లో మోలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అల్ల సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ వైస్ ఎంపీపీలు అంబాల కొమురయ్య పిట్టల రవికుమార్ జైపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ రెడ్డి చింతిరెడ్డి విజేందర్ రెడ్డి డాక్టర్ రాజన్న అంకం రమేష్ సామ డిల్లీ శంకర్ చొప్పరి రాజయ్య పుప్పాల శంకర్, రెడ్డి రజినీకాంత్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ సిరి శెట్టి రాహుల్ గౌడ్ వంగ రాయమల్లు వంగ శ్రీనివాస్ ఎండి రఫీ నాగపూరి రవి, బైరి రవి గౌడ్, అల్లం సతీష్ నిర్ల శ్రీనివాస్, తీర్థాల వీరయ్య కొండ్ర లక్ష్మణ్ మీనుగు సంతోష్, రేగుల సదానందం రాచర్ల రాకేష్ అసంశెట్టి కృష్ణ మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



ఏకైక ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడనీ త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రాబోవు గురు పౌర్ణమి పండుగ ను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం చేయడం జరిగింది. త్రైతసిద్ధాంతం, ప్ర బోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు శ్రీ రామోజు సతీష్, గోపికృష్ణ, ప్రియాంక, అద్వితీయ, జ్యోతి, సరిత, తిరుపతి, రాహుల్, శ్రావణ్, సిద్ధార్థ్, సంతోష్, కుమారస్వామి, రాధిక, నరేష్, దైవ జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## మంత్రి ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన విజయ్ ఆజాద్

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



మెటుపల్లి శివారులో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వాహనం ప్రమాదానికి గురికాగా..మంత్రి ని కరీంనగర్ లో టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఆదివారం కలిసి విచారం వ్యక్తం చేశారు. కోరుట్ల,మెటుపల్లి లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం పర్యటించి,రాత్రి తిరుగు ప్రయాణంలో మారుతినగర్ వద్ద మంత్రి వాహనం రోడ్డు ప్రమాదానికి గురికాగా..జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేసిన టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ,సానుభూతి తెలిపారు.వీరి వెంట సీనియర్ న్యాయవాది సురభి అశోక్, నాయకులు ఎండి రైసోద్దిన్,కాజా అజీమ్,కెసిఆర్,కంతి హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దుగ్గొండి, జూన్ 29, ప్రభాతవార్త**

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో 1999-2000లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 113 మంది పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువులు చెప్పిన గురువులు విజయ్‌కుమార్, రమేష్‌బాబు, సదానందం, దేవికరుణ, శ్రీరామోజు ప్రభాకర్, నాతి వెంకటేశ్వర్లు, సరస్వతి, తప్పెట లక్ష్మినారాణ బోకేలతో శాలువాలతో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. అనంతరం 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు అప్యాయతంగా పలకరించుకొని ఆలింగనం చేసుకొని చదువులు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమం గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థి జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు అంకతి జనార్దన్ మాట్లాడుతూ అప్పటి విద్యా విధానం, ఇప్పటి విద్యా విధానంలోని తేడాలను వివరించారు. అప్పట్లో తల్లిదండ్రులు విద్యాబోధనలో ఉపాధ్యాయులకు మద్దతు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై అంచనాలు పెంచుకున్నారని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు సంస్కారం నేర్పించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ



ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థి జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధం, ప్రేమను ఈ కార్యక్రమంలో చూపించారు. అనంతరం పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అట్టహాసంగా అలరించారు. 25 సంవత్సరాల తర్వాత ఇంత మంది ఒకే వేదిక పైకి చేరడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారు మరోసారి బాల్యంలోకి వెళ్లి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంకతి జనార్దన్, ఉపాధ్యాయులు సంపత్, గణపతి శర్మ, రవీందర్, మధునయ్య, మల్లేష్, కిషన్ రావు, పూర్వ విద్యార్థులు కృష్ణ, ఓంకార్, రాజేందర్, మోహన్, రవి, రత్నాకర్, సుమన్, అశోక్, దేవరాజు, శివరాం, ప్రవీణ్, శ్రీను పాల్గొన్నారు.




# డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు రత్నం కి ఘన సన్మానం

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**



హుజూరాబాద్ పట్టణానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు వేల్పుల రత్నం ను ఆదివారం ఎంఆఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాదిగల కోసం కృషి చేసిన రత్నం ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మంద సామ్యూల్, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కాసిం, మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్ లు సన్మానించారు. రత్నంకు సన్మానం జరగడం పట్ల ఎంఆఎఫ్ నాయకులు మట్టల ప్రకాష్, రెంటాల సుమన్, బోడ మల్లయ్య, ఇమ్మడి దయాకర్, రుద్రారపు వెంకటస్వామి, వెంకటస్వామి, మిడిదొడ్డి సంపత్, ఎర్ర రాజు, మోర సతీష్, వేల్పుల ప్రభాకర్ లు హర్షం వ్యక్తం చేశారు.

# రజక సభ్యుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

-- రజక సంఘం

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజూరాబాద్ రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి నగర్ లో ఆదివారం రజక సంఘం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక వృత్తి ధరల పెంపుదలకు, మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సంఘం ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. అలాగే ఆలయ నిర్మాణానికి దాతలు విరాళాలు అందించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొలిపాక శ్రీనివాస్ రూ. 50,000, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్ రూ. 20,116, కొండపాక శ్రీనివాస్ రూ. 15,000, సభ్యులు నల్ల బాలరాజ్, కొలిపాక శంకర్, కొలిపాక సారయ్య, నల్ల సదయ్య రూ. 10,000 లతో పాటు దాతలు విరాళాలు అందించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ... పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కులవృత్తుల ధరలు



పెంచడం ద్వారా ఆర్థికంగా చేయూత లభిస్తుందన్నారు. సంఘ సభ్యులు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు. అలాగే సంఘంలోని ప్రతి ఒక్కరికి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం బాధ్యులు కొలిపాక సారయ్య, కొండపాక శ్రీనివాస్, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక శంకరయ్య, రజక మహిళా సంఘం బాధ్యులు కొండపాక లక్ష్మి, నిమ్మటూరి రమ, కొలిపాక రాజేశ్వరి, గోపు శాంత కుమారి లతో పాటు సంఘ సభ్యులు, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 2000 -2001 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ 25 సంవత్సరాల అనుభవాన్ని వెలుబుచ్చారు. 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు వారి అనుభవాలని, శ్రీ సరస్వతి శిశు మందిర్ నేర్పిన జ్ఞానాన్ని, జోడించుకొని మేము ఎంతో నైపుణ్యాన్ని పొందామని అన్నారు. అనంతరం వారికి చదువు చెప్పిన గురువులను సత్కరించి పూల మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఆవాల రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిని అధ్యక్ష, కార్యదర్శులు శ్రీలం శ్రీనివాస్, దాసరి రవీందర్, పాకాల రవీందర్ రెడ్డి, కేతుపెల్లి మాధవ రెడ్డి, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పూర్వాచార్యులు బుర్ర శివయ్య, చెరుకు సోమయ్య, డింగరి రవి కుమార్, దూడం సాంబయ్య, త్రివెంగల ఆచార్యులు ఆకినపల్లి వర ప్రసాద్, శ్రీనివాస్, ఇనుకొండ దేవేందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ఆచార్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు గోడ ప్రతుల ద్వారా పోలీసుల ప్రచారం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో గంజాయి లాంటి మత్తు పదార్థాల సేకరణ, అమ్మిన, రవాణా, సాగు చేసినా అంతే కాకుండా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడిన, ఆడించిన నేరమని, వీటిని అరికట్టే బాధ్యత మన ఊరు దేనిని అంశాలను కలిగిన గోడ ప్రతులను వీణవంక పోలీసులు గోడల పై అంటించారు.

# రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య కు ఘనంగా నివాళులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కొండపాక శంకరయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా ఆదివారం తన ప్రియ శిష్యులు ఘనంగా నివాళులు అర్పించి, తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కొండపాక శంకరయ్య నాటి కరీంనగర్ జిల్లా ఎల్లంతుర్తి మండలం గోపాలపురం గ్రామంలో ఉద్యోగరీత్యా సుమారు 12 సంవత్సరాల పాటు పని చేసి ఆ పాఠశాలలో విద్యనభ్యసించిన నిరుపేద బిడ్డలను కుల, మతాలకతీతంగా గొప్పగా ఎదగాలని, ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయి ఎదిగే విధంగా శిక్షణ ఇస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపి మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన వ్యాయామ ఉపాధ్యాయుడే కాకుండా ప్రధానో



పాధ్యాయులుగా వివిధ ప్రాంతాలలో విశేషమైన సేవలను అందించి ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులను క్రీడారంగంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలలో విజేతలుగా నిలిపిన ఘనత ఆయనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. సరస్వతి, కే. తిరుమల, ఎస్. శ్యామ్ సుందర్, కే. శ్రీనివాస్, కే. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పెద్దపూర, జూన్ 29 ప్రభాతవార్త**

సిద్దార్థ స్కూల్ ఎస్ ఎస్ సి 200910 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో మల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలు నెమరు వేసుకొని అనంతరం ఆనాటి సిద్దార్థ యజమాన్యం బోధన చేసిన ఉపాధ్యాయులు శ్రీనివాస చారి ,సలికంటి వెంకటయ్య, కర్ర సైదిరెడ్డి కర్ర రాణి, షరీఫ్, పద్మ నరసింహ, నరేందర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కేతావత్ రంగానాయక్, హనుమాన్ నాయక్, వేణు నరేష్, సత్యనారాయణ, నగేష్ కృష్ణమూర్తి, గణేష్ సీతారామయ్య, నరహరి, నాగు, రవికుమార్, హనుమ లావణ్య ,రోజా, సరిత, మోనిక, అనిత ,స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ట్రాక్టర్ బ్యాటరీను అపహరించిన దొంగలు

**నల్గొండ రూరల్ జూన్ 29, ప్రభాతవార్త:**

నల్గొండ మండలం పెద్ద సూరారం గ్రామ శివారులోని సబ్ స్టేషన్ పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రంలోని స్వరాజ్ ట్రాక్టర్ బ్యాటరీని శనివారం రాత్రి దొంగలు అపహరించారు. మండలంలోని ఖాజీ రామారం గ్రామానికి చెందిన కొప్పుల రమేష్ రోజువారీగా పొలం దున్ని పొలంలో ట్రాక్టర్ పెట్టి యధావిధిగా ఇంటికి రావడం జరిగింది. ఆదివారం ఉదయం ట్రాక్టర్ దగ్గరికి వెళ్లి చూడగా దొంగలు ట్రాక్టర్ బ్యాటరీని అపహరించడం జరిగింది. సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం బాధితుడు కొప్పుల రమేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# సొంతింటి కలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి

## సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని,ప్రభాతవార్త:



సింగరేణి ఉద్యోగులకు సొంతింటి కలను నెరవే ర్చడంలో సింగరేణి,రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఉద్యోగు లకు సొంతిల్లు అమలు చేయమంటే క్వార్టర్లు నిర్మిస్తామనడం ఎందుకని ప్రశ్నించారు. గోదావరి ఖనిలోని సిఐటియు కార్యాలయంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచ్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సిఐటి యు గత మూడు సంవత్సరాల నుంచి సింగరేణి కార్మికులందరికీ నయా పైసాఖర్చు లేకుండా సింగరేణి భారం పడకుండా,ప్రభుత్వానికి లాభం చేకూర్చేలా సొంతిల్లు అమలు చేయొచ్చని సింగరేణి యాజమాన్యానికి,రాష్ట్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా వినతి పత్రాలు అందించి వివరం చినప్పటికీ సొంతిల్లు అమలు చేయడం లేదని అన్నారు.రూ.450 కోట్లతో 1003 క్వాటర్లు నిర్మిస్తామని, అందుకు 40-50 సంవత్సరాల పైబడిన క్వాటర్లు కూల్చేసి వాటి స్థానంలో డబుల్ బెడ్ రూమ్ క్వాటర్స్ నిర్మిస్తామని యజమాన్యం ప్రకటిస్తుందని, ఇలా చేస్తే సింగరేణి సంస్థలో దాదాపుగా 60 శాతం మేరకు 50 సంవత్సరాలు పైబడిన క్వార్టర్లే ఉన్నాయని,అంటే 1000 క్వార్ట ర్లు కడితేనే రూ.450 కోట్ల ఖర్చు అవుతున్నా యని,అంటే మిగతా కాలం చెల్లిన క్వార్టర్లు కూల్చేసి డబుల్ బెడ్ రూములు నిర్మిస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందో యజమా న్యం ఆలోచించాలని కోరారు. అదే కార్మికునికి సొంతిల్లు అమలు చేస్తే కంపెనీకి భారం పడకుండా ఉంటుందని తెలిపారు.ఈ నిర్ణయాలు ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నరో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు.సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కార్మికులు అహర్నిశలు శ్రమించి రక్తాన్ని చెమటగా మార్చి వేల కోట్ల రూపాయలు లాభాలు తెస్తుంటే కార్మిక ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా సొంతిల్లు అమలు చేయకుండా క్వార్టర్లు నిర్మించడం వల్ల ఎవరికి లాభం చేకూరుస్తున్నారనే విషయాన్ని యజమాన్యం,ప్రభుత్వం ఆలోచించా లని కోరారు. సిఐటియు యూనియన్‌గా సింగరేణి స్థలం ఒక ఎకరం చూపిస్తే అందులో కార్మికునికి రూ.22 లక్షలలో ఇల్లు వచ్చే విధంగా తాము ప్లాన్ చేయిస్తామని,ఇల్లు కట్టి చూస్తామని, ఈ నిర్మాణాలలో అటు కంపెనీ గానీ కార్మికుని ఎలాంటి భారం పడకుండా ప్రభుత్వానికి పేరు వచ్చేలా కార్మికులందరికీ ఇల్లు వచ్చేలా తమ దగ్గర ప్లాన్ ఉందని,అమలు చేయించి చూపిస్తామని, కేవలం సింగరేణి యాజమాన్యం చూపించా ల్సింది స్థలం మాత్రమేనని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఆలోచించాలని,అన్ని వివరాలు వినతి పత్రాలలో లెక్కల ద్వారా చేసి చూపించామని, దాంతో కార్మికునికి సొంతిల్లు కల నెరవేరుతుందని, కంపెనీకి కూడా లాభం ఉంటుం దని, ప్రభుత్వానికి పేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ట్రెజరర్ ఈ.సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్‌కె గౌస్,సానం రవి,దాసరి సురేష్,ఈద వెంకటేశ్వర్లు,వంగల శివరాంరెడ్డి, జె.సత్యనారాయణ, పెద్దపల్లి శశికి రణ్,శ్రావణ్, ఇలుగాల రవి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## తరలిన బిఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఘన స్వాగతం పలికేందుకు రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివెళ్లారు. వ్యాళ్ల హరీష్ రెడ్డి విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా రామగుండం నియోజకవర్గంలో పేదలకు అండగా సామాజిక సేవలు నిర్వహిస్తూ అమెరికాలో బిఆర్ఎస్ పార్టీకి ఎన్ఆర్ఐ నాయకులుగా వ్యవహరిస్తున్నారు. అమెరికా నుంచి ఇండియాకు వస్తున్న సందర్భంగా హరీష్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు హైదరాబాద్ విమానాశ్రయానికి రామగుండం నియోజక వర్గం నుంచి తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో నాయకులు జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, భాస్కర్ రెడ్డి, బూరుగు వంశీకృష్ణ, రామస్వామి, బోట్ల పోషం, పిడుగు శ్రీనివాస్, అతహారుద్దీన్, అబ్దుల్ గపూర్, రంగు దుర్గాప్రసాద్, మాడిశెట్టి రవి, సురేష్, అనిల్ తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ రామగుండం నూతన అధ్యక్షులుగా వడ్లకొండ ఎల్లప్ప


గోదావరిఖని,ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని ఆర్ఆర్ గార్డెన్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం 54వ ఇన్‌స్టాలేషన్ సెర్మనీ వేడుకలు శనివారం రాత్రి అధ్యక్షులు పి.మల్లికార్జున్ అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీగవర్నర్ లయన్ అనంతుల శివప్రసాద్ హాజరై మాట్లాడుతూ రామగుండం లయన్స్ క్లబ్ సేవలు ఐదు దశాబ్దాలుగా వివిధ రూపాలలో నిరుపేదలకు అండగా సామాజిక బాధ్యతగా చేస్తున్న సేవ కార్యక్రమాలు 320జికి గర్వకారణంగా నిలివారని కొనియాడారు.లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని అన్నారు.ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా వడ్లకొండ ఎల్లప్ప,సెక్రటరీగా ముడతనపల్లి సారయ్య, ట్రెజరర్‌గా మారుపాక రాజేంద్ర కుమార్, డైరెక్టర్లు, కమిటీ సభ్యులచే ముఖ్య అతిథి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లాలోని లయన్స్ క్లబ్ బాధ్యులు, పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిస్టిక్ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, సీనియర్ లయన్ సభ్యులు మేడిశెట్టిగంగాధర్,తిలక్‌చక్రవర్తి,బంకరామస్వామి,కజాంపురం రాజేందర్‌తో పాటు లయన్స్‌క్లబ్ సభ్యులు,లయన్‌మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు 40 బెంచీల వితరణ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామంలో ని ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం ఆదివారం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 40 బెంచీలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పిల్లలకు బెంచీలు అందించిన విశాఖ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్,మాజీ ఎంపీ,రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన కనగర్తి విద్యార్థులు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి కి చెందిన ముద్దమల్ల అజయ్ యు 14 బాలుర విభాగం ట్రయా తలాన్ లో గోల్డ్ మెడల్, సిద్ది వినాయక్ సిల్వర్ మెడల్ యు 14 బాలిక విభాగం లో అనవేన అర్చన ట్రయా తలాన్ గోల్డ్ మెడల్, యు 12 బాలిక విభాగం లో దామ జయశ్రీ 60మీ, కిడ్స్ జావెలిన్ లో గోల్డ్ మెడల్స్, యు 12 బాలుర విభాగం లో నైతం శశాంత్ కిడ్స్ జావెలిన్ ,60మీ రన్ లో సిల్వర్ మెడల్స్ తో హన్మకొండ వేదికగా జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నిక ఐనట్టు ఓదెల ఎంఈఓ. వై రమేష్ పత్రికా సమావేశం లో తెలిపారు.జిల్లా స్థాయి లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర కి ఎంపిక ఐన విద్యార్థులకు కనగర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు , అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.



## నిరుపేదలకు అండగా సిరిసేటి రాహుల్ గౌడ్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజమ్మ కు ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ అవ్వడంతో ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉన్నడంతో హాస్పిటల్ లో చేర్పగా ఆక్సిజన్ తప్పని సరిగా ఉండాలి అని చెప్పారు వారి యొక్క ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున రాజమ్మను ఇంటికి తీసుకవచ్చారు ఈ విషయం ఓదెల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిసేటి రాహుల్ గౌడ్ కు తెలియడంతో వెంటనే తన సొంత ఖర్చుతో ఆక్సిజన్ యంత్రంని కొనిచ్చారు నిరుపేదలకు అండగా నిలిచిన రాహుల్ గౌడ్ కు స్థానిక నాయకులు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు సిరిసేటి రాహుల్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ డాక్టర్ డి.రాజన్న మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య వంగ శ్రీనివాస్ డాక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## దేవుడి హుండీలో విదేశీ కరెన్సీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని మొట్లపల్లి శ్రీ లక్ష్మీగణపతి సుబ్రమణ్యస్వామి రామాలయం శివాలయం పోచమ్మ ఆలయాలలో ని హుండీలో భక్తులు విదేశీ కరెన్సీ నోట్లు వేశారు.ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ దొమ్మటి రవి గ్రామస్తుల సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టగా హుండీలో విదేశీ కరెన్సీ నోట్లు దర్శనం ఇవ్వడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దొమ్మటి రవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయఅభివృద్ధి కమిటీ వైస్‌చైర్మన్ జంగా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రూపిరెడ్డి మోహన్‌రెడ్డి,మాజీ సర్పంచులు తుల మనోహర్‌రావు, గోనే శ్యామ్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు దోచిపెట్టి కార్మికుల పొట్టలు కొట్టే సంస్కరణలు: తుమ్మల వీరారెడ్డి




*హాలియా, ప్రభాతవార్త, జూన్ 29:*

నాడు ఎందరో బలిదానాలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టే విధంగా సంస్కరణలు చేస్తున్నారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివారం హాలియాలో స్థానిక సుందరయ్య భవన్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ సిఐటియు విస్తృత జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి సాధించుకున్న చట్టాలను స్వాతంత్రానంతరం సాధించుకున్న వేతన చట్టాలను పారిశ్రామిక చట్టాలను మొత్తాన్ని తుంగలో తొక్కి పెట్టుబడుదారులకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడులుగా కుదించారని ఆవేదన వ్యక్తపరిచారు. కార్మికుడు సంఘం పెట్టే అవకాశం లేకుండా ఈ కోడ్ లో కుదించారని సమ్మెలు చేసే అవకాశం లేకుండా సమ్మె చేస్తే సస్పెండ్ చేసి కేసులు పెట్టే విధంగా ఇందులో పొందుపరిచారని, యాజమాన్యాల కనుకూలంగా నాలుగు కోడ్ లను తీసుకొచ్చారని నిత్యావసరల వస్తువులధరలకు అనుకూలంగా కనీస వేతన చట్టాలు ఉండకుండా యాజమాన్యాల కనీస వేతన నిర్ణయం చేసే విధంగా పొందుపరిచారన్నారు. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తున్నారని దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని, అటు వ్యవసాయ రంగాన్ని, ఇటి వ్యవసాయ ఉపాధామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటులో నిర్ణయాలు చేస్తున్నారన్నారు. మోడీ అరాచక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు కర్షకులు వ్యవసాయ కూలీలు మేధావులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, జిల్లా నాయకులు ఎస్కే బషీర్, వెంకటమ్మ, లక్ష్మమ్మ, నర్సిరెడ్డి, దుబ్బా చంద్రయ్య, రేబెల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ హుస్సేన్, చిరంజీవి, వేణుగోపాల్, సైదిరెడ్డి, నన్నేసాహెబ్, అన్నేపాక శ్రీను, అనూష తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ అరెస్టు దారుణం


## బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు



**దేవరకొండ, జూన్ 29, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా మహా న్యూస్ ఛానల్ లో ప్రసారాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించిన బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో పాటు ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు ఆదివారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ను రాజకీయం ఎదుర్కోలేక అసత్యాలను ప్రసారం చేసి వ్యక్తిత్వానికి భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా ముసుగులో కొన్ని చానల్స్ ,పత్రికలు పనిగట్టుకొని విషప్రచారం చేస్తున్నాయని .అలా ప్రచారం చేస్తున్న వారి వైఖరిలో మార్పులు రాకపోతే భవిష్యత్తులో మరిన్ని భౌతిక దాడులు జరుగుతాయని హెచ్చరించారు. ఆంధ్ర మీడియా హైదరాబాద్ రాజధాని అడ్డాగా మార్చుకొని తెచ్చిన తెలంగాణలో ఆనాడు రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా నేడు రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ కు వ్యతిరేకంగా అసత్యాలను మీడియా ముసుగులో ప్రచారం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని విచ్చిన్నం చేయాలని చూస్తు న్నారని అన్నారు. ఆంధ్ర పాలకులకు ఊడిగం చేస్తూ తెలంగాణ వనరులను, సహజ సంపదలను వారికి దోచి పెట్టే విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని చెప్పారు. మహా న్యూస్ పై జరిగిన దాడిని ఖండించిన ప్రముఖులు అదే విధంగా కేటీఆర్ ను వారి వ్యక్తిగత ప్రతిష్టను ప్రతిష్ట దిగదార్చే విధంగా మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మహా న్యూస్ యాజమాన్యం తక్షణమే కేటీఆర్ కు క్షమాపణ చెప్పాలని వారు చేసిన ప్రసారాలు తప్పిదలనీ ఒప్పుకోవాలని రాజు డిమాండ్ చేశారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 29:*



అనుముల మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ ఒగిరాల శ్రీధర్ తల్లి ఒగిరాల లీలావతికి సీఎం రిలీఫ్ ఫన్ కింద వచ్చిన 42 వేల రూపాయల చెక్కును నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీ రెడ్డి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు విజయ రామారావు, డాక్టర్ శ్రీధర్, మాజీ ఎంపిటిసి అంజమ్మ సర్దార్, యడవల్లి రాంబాబు, తేరా హనుమంతు, మున్సుబ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలను స్థానిక కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతి విద్యాసాగర్, దుబ్బాక నరసింహ రెడ్డి లు స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, గుడిపాటి లక్ష్మీ నరసింహ, వెలిమినేడు సింగల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, బొబ్బల రాంరెడ్డి, ఎద్దులపూరి కృష్ణ, పాల శివ, దేశపాక రాజేష్, బెల్లి సత్తయ్య, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# పోచమ్మ బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

*రామడుగు ప్రభాతవార్త,*

చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం రామడుగు మండలం కొరుటపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలకు హాజరై అమ్మవారి గుడిలో దర్శనం చేసుకోని అనంతరం రామడుగు గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కు హాజరై బోనం ఎత్తుకోని అమ్మవారి గుడికి వెళ్ళి దర్శనం చేసుకున్నారు రామడుగు మండల ప్రజలపై అమ్మవారి అశిస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ రామడుగు మండలం అధ్యక్షులు జవ్వాజి హరిష్, దేశరాజుపల్లి సర్పంచ్ కోల రమేష్, మాజీ ఎంపిటీసి నరేందర్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి పంజాల శ్రీను, స్వామి, లక్ష్మణ్, మనీష్ , అజయ్, మదు, బిట్టు, రాజన్ కుమార్, ఆసిఫ్, కర్ణ శ్రీను, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.






# మృతుల కుటుంబాలను పరామర్శించి సహాయం అందించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలో ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటించారు, ఈ సందర్భంగా, నూక పల్లి, మల్యాల లో వివిధ కారణాల చేత మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు, నూక పెల్లి గ్రామానికి చెందిన కనకుంట్ల హిమబిందు, రంగినేని జడల నరసయ్య, నుల్గొండ భూమన్న లు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి 10 వేల ఆర్థిక సాయం అందజేశారు, అంతే కాకుండా, మల్యాల మండల కేంద్రంలో గసికంటి అజయ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, కనకట్ల జలంధర్, మిలిటరీ శ్రీనివాస్ , ముదాం మల్లేశం, చిర్ర ప్రవీణ్, రాజ నర్సింగరావు, గోగూరి మహిపాల్ రెడ్డి, కట్కూరి ప్రశాంత్ ,చిలుమల్ల రాజలింగం, బండి రవి, ప్రభాకర్ ,కమలాకర్, మనోజ్, ప్రసాద్, నివాస్ పాల్గొన్నారు

# పెద్దపులి వేషం వేయాలంటే పోలీస్ పర్మిషన్ తప్పనిసరి

*మల్యాల, ప్రభాతవార్త*




మొహరం వేడుకల సందర్భంగా గ్రామాలలో పెద్దపులి వేషం వేయాలంటే పోలీసులకు తప్పనిసరి తమ వివరాలు అందజేసి అనుమతి తీసుకోవాల్సిందేనని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, పులి వేషం వేయ దల్చుకున్నవారు తమ యొక్క పూర్తి వివరాలు పోలీస్ స్టేషన్లో అందజేయాలని పోలీసులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు, ఎటువంటి అలజడులు లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో పులి వేషాల ను నిర్వహించుకుని శాంతి భద్రతలకు భంగం కలగాకుండా సహకరించాలన్నారు, ఎవరు ఈ రోజు పెద్దపులి వేషాలు వేస్తున్నారన్న విషయం పోలీసులకు సమాచారం ఉంటేనే, ఘర్షణలు వివాదాలకు తావు లేకుండా తగు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, పులి వేషం వేసేవారు ఎవరైనా తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో తమ వివరాలు అందజేయాలని ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కుమార్ సూచించారు, పోలీసుల సూచనలు పాటించనీ వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతుందని ఎస్ఐ హెచ్చరించారు

# వైకుంఠధామాలలో సమస్యలను తీర్చండి

*మల్యాల, ప్రభాతవార్త*

మల్యాల మండల పరిధిలో వైకుంఠధామాల ను లక్షలు వెచ్చించి నిర్మించినప్పటికీ, కనీస వసతులు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని , గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటికైనా వైకుంఠధామాలలో నెలకొన్న సమస్యలను తొలగించాలని మండల కేంద్రం కు చెందిన కొక్కుల రాజు కోరారు,

# స్వగ్రామంపై మమకారం...అభివృద్ధికి సహకారం

**-మూడపల్లిలో అభివృద్ధికి కృషి చేస్తున్న సాగర్ రావు**

చందుర్తి జూన్ 29 (ప్రభాతవార్త):





స్వగ్రామంపై మమకారంతో... అభివృద్ధికి సహకారం అందిస్తున్నారు... తల్లిదండ్రుల స్మారకర్థం గ్రామంలో రెండు శుద్ధ జల కేంద్రాలను ఏర్పాటు చేశాడు, చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల అధినేత జువ్వాడి సాగర్ రావు తన తల్లిదండ్రులు మంగమ్మ, నారాయణరావు స్మారకర్థం గత 17 సంవత్సరాల క్రితం గ్రామానికి (వాటర్ ప్లాంట్) శుద్ధ జల కేంద్రాన్ని అందజేశారు గత 17 సంవత్సరాలుగా మూడపల్లి గ్రామ ప్రజలకు మంచినీటిని అందజేస్తున్న యంత్రానికి రిపేర్ రావడంతో గ్రామ ప్రజల కోరిక మేరకు మళ్లీ 90 వేల రూపాయలు అందజేసి ప్లాంట్ కు మరమ్మత్తులు చేయించాడు, తిరిగి వాటర్ ప్లాంట్ ఆదివారం నుండి గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది, ప్రతి సంవత్సరం గ్రామంలో విద్యార్థులకు సుమారుగా 70 వేల రూపాయల విలువగల నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నారు, గత సంవత్సరం గ్రామంలో ఎస్సీ కాలనీ లో మరో శుద్ధ జల కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు, గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు, స్వగ్రామంపై మమకారంతో గ్రామ అభివృద్ధికి చేయూతనందిస్తున్న జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల అధినేత సాగర్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

ప్రభాతవార్త కోనరావుపేట:



గ్రామ గ్రామాన జూలై 07న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలిగందుల బిక్షపతి మాదిగ అన్నారు ఆదివారం మండలంలోని సుద్దాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెకు భూమి పూజ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి జూలై 7 తేదీన 31 సంవత్సరాలు గడుస్తున్నాయి,, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 జులై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్యమం, ఎస్సీ ల వర్గీకరణ కొరకు సమాజం అందించిన సంఘీభావం మద్దతుతో విజయాన్ని సాధించడం జరిగింది అదే సందర్భంలో కులం కోసం ఏర్పడ్డసంఘమైనప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో మానవీయకోణంతో ప్రభుత్వాలతో విరోచితమైన పోరాటాన్ని కొనసాగించి, ఆరోగ్యశ్రీ , వృద్ధులు వికలాంగులు వితంతువులు, పెన్షన్ల పెంపుతో పాటు, 6 కిలోల బియ్యం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను యధావిధిగా కాపాడు కోసం, మహిళలపై రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుకై, ఇలా చెప్పుకుంటూ పోతే సమాజం పట్ల బాధ్యతతో అనేకమైనటువంటి మానవీయ కోణంతో ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ది అని జిల్లాలో ప్రతి గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గెలు చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు దొబ్బల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీ మండల కార్యదర్శి దండు స్వామి , గ్రామ కుల సంఘ నాయకులు దొబ్బలదేవయ్య మాదిగ,లింగయ్య మాదిగ, కాంతయ్య మాదిగ ,రాజయ్య , సంజీవ్ , రాము ,ప్రణయ్ బలమైసయ్య మాదిగ ,నరేష్ మాదిగ, దండు స్వామి, దర్మెందర్ మాదిగ, ఒద్యరపు గంగయ్య , శంకర్ మాదిగ,రాజయ్య మాదిగ, బొడ్డు మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

ప్రభాతవార్త కోనారావుపేట:




రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని వేములవాడ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు నవీన్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్త సమావేశాన్ని ఆదివారం నిర్వహించి మాట్లాడారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిన చూడాలని కోరారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులను దృష్ట పెట్టుకుని ప్రతి కార్యకర్త పార్టీ కోసం పని చేయాలని అన్నారు ఈ అబ్బ సామి దినేష్ అరుణ్ నవీన్ సృజన్ మురళి కార్తీక్ శేఖర్ మధుసూదన్ రెడ్డి రాకేష్ శ్రీకాంత్ గణేష్ వేణు ఉన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-అపూర్వం,భావోద్వేగ సన్నివేశంతో అలుముకున్న ప్రాంగణం**

ఎండపల్లి.ప్రభాత వార్త:



మండల కేంద్రంలో 1987-88 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు 37 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వం గా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా భావోద్వేగ సన్నివేశంతో చిన్ననాటి మధుర స్మృతులు గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయత, అభిమానంతో పలకరించుకుంటూ ఆప్యాయతల నడుమ ఆలింగనం చేసుకుంటూ ఘనంగా జరుపుకున్నారు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ తోటి స్నేహితులకు ఏ ఆపద వచ్చిన మేము ఉన్నామంటూ చేదోడు వాదోడుగా అందరూ కలిసి ఆదుకొని, స్నేహానికి ప్రతీకగా నిలుస్తున్న నాటి విద్యార్థులు .నేడు వయసు పైబడిన ఇంకా స్నేహాన్ని వీడకుండా ఆపదలో ఆదుకుంటూ ఉంటున్న స్నేహితులకు ఒకరికొకరు శుభాభివందనాలు తెలుపుకున్నారు

# వేములవాడ వార్త

## క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కనకరాజు**

చందుర్తి జూన్ 29 (ప్రభాతవార్త):



క్రీడాకారులు క్రీడలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి బింరాజు కనకరాజు అన్నారు, చందుర్తి మండలం మూడ పల్లి గ్రామంలో సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా చత్రపతి వారియర్స్ జట్టుకు కనకరాజు ఆదివారం క్రీడ దుస్తులను పంపిణీ చేశారు, క్రీడాకారులు క్రీడలతో పాటు సామాజిక సేవా కార్యక్రమంలో ముందు ఉండాలన్నారు, మూడపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సహకారంతో సంవత్సరకాలంలో క్రీడా ప్రాంగణం అందుబాటులోకి వస్తుందన్నారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో వాహనాల తనిఖీ

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలం వేములవాడ నుండి కోరుట్ల వెళ్లే ప్రధాన రహదారి మానాల ఎక్స్ రోడ్డు వద్ద రుద్రంగి ఎస్ఐ బి శ్రీనివాస్ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగామద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లునిర్వహించారు, కాగితాలు లేని వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లేని వారికి జరిమానాలు విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ బి శ్రీనివాస్ మాట్లాడుతూవాహనాలు నడిపేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగిఉండాలని మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు.

## ఘనంగా జాతీయ కెమెరా దినోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:

స్థానిక ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ కెమెరా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక అయ్యప్ప దేవాలయంలో స్వామి వారి ముందు కెమెరాలను పెట్టి వాటికి పూజలు నిర్వహించారు. అలాగే ఛాయాచిత్ర యంత్ర దేవత విగ్రహాన్ని మట్టితో తయారుచేసి విగ్రహం ముందు కెమెరాలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడికి సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల బీసీ సంక్షేమ సంఘం మండలా ధ్యక్షుడిగా నియమితులైన పాతదాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన ఎనగందుల రమేశ్ నియమితులయ్యారు. కాగా ఆయనను ఆదివారం సన్మానించిన మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, జిల్లా కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జనరల్ సెక్రటరీ బోయిని హన్మండ్లు,కొత్తూరి గంగారెడ్డి ఇప్పపెల్లి గణేష్, గాదె మనోహార్, కొమిరెడ్డి రాజా రెడ్డి,మొగలి రాజేందర్,కోడిసేర్ల గంగారాం,రవి, గాజుల రంజిత్ నూతిపెల్లి రాజేందర్ ఆడెపు వెంకట్ మామిడాల శ్రీనివాస్ పాల్గొన్నారు మండల అధ్యకులు చిన్నారెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమములో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన బుగ్గి అశోక్ అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం మరణించగా మృతిని కుటుంబానికి నేతకాని సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంజాయిల చంద్రకాంత్ రూ.5 వేల నగదు తోపాటు కిరాణా సామాగ్రిని అందించారు. మృతుని కుటుంబ సభ్యులు నిరుపేదలు కావడంతో కొంత సాయం అందించాలని భావించిన చంద్రకాంత్ వారి ఇంటికి వెళ్లి ఇట్టి సాయం అందించాడు. అతని వెంట నేతకాని సంఘం నాయకులు నల్ల శ్రీహరి, బోర్లకుంట వినోద్, దుర్గం సుధాకర్ తదితరులున్నారు.

## ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయవద్దు

### -ఎస్ఐ గోవర్ధన్

నల్లబెల్లి, జూన్ 29, ప్రభాతవార్త

మొబైల్‌లో తరుచు వచ్చే ఏపికే ఫైల్‌లను ఎటువంటి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదని ఓపెన్ చేస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని నల్లబెల్లి ఎస్ఐ వి.గోవర్ధన్ మండల ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ఏపికె, ఎస్‌బిఐ ఏపికె, పీఎం కిసాన్ ఏపికె, యూనియన్ బ్యాంక్ ఏపికె, సిఎస్ఇ ఏపికె, స్టడీ బ్యాంక్ ఏపికె ఇకెవైసి ఏపికె అని వచ్చే ఫైల్స్‌ను మన మొబైల్‌లో ఓపెన్ చేసినట్లయితే మొబైల్ వెంటనే హ్యాక్‌కు గురవుతుందని ఆయన తెలియజేశారు. మీ ఫోన్‌లో ఉన్న డేటాతో పాటు మీ అకౌంట్‌లో ఉన్న డబ్బులు దొంగిలించబడుతాయని మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఇలాంటి ఏపికె ఫైల్స్‌ను ఓపెన్ చేసి అంతర్గత విషయాలను తెలియజేయకుండా ఉంటే మంచిదన్నారు. ఇలా ఇబ్బందులకు గురైన వ్యక్తులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి సైబర్ క్రైం జరుగకుండా తగు న్యాయం పొందాలని ఆయన కోరారు.

## సుల్తానాబాద్‌కు అదనపు కోర్టు మంజూరు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ,అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను ప్రభుత్వం మంజూరి చేసింది.ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 43, 27.06.2025 ద్వారా సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి రేండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ కు అదనపు కోర్టు మంజూరి చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు లకు బార్ అసోసియేషన్, న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

గోదావరిఖని,ప్రభాతవార్త:




గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన ఒంటరి మహిళ మేకల సరోజ గత రెండు సంవత్సరాలుగా కిడ్నీ, లివర్ సంబంధిత సమస్యతో బాధ పడుతుంది. చికిత్స పొందేందుకు డబ్బులు లేక పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ నీడ మన 100 రూపాయలు సమాజం కోసం గ్రూప్ నుంచి 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. దాతలు ముందుకు వచ్చి అనారోగ్య బాధితురాలికి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌తో పాటు తదితరులున్నారు.

## నిషేదిత గుట్కా పట్టివేత

నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త

పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు పెట్రోల్ బంక్ సమీపంలో నిషేదిత గుట్కాను పట్టుకున్నట్లు సిఐ రఘుపతిరెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేటకి ఒక ఓమ్ని వ్యాన్‌లో ప్రభుత్వ నిషేదిత గుట్కా, అంబర్లు తీసుకొస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ రోడ్డు సర్వాపురం బంక్ వద్ద అట్టి వ్యాన్‌ను పట్టుకోవడం జరిగిందని వాహనంలో దాదాపు 2లక్షల విలువ చేసే గుట్కా, అంబర్ ప్యాకెట్లు లభ్యమైనట్లు ఇట్టి చర్యకు పాల్పడిన కమలాపురం గ్రామానికి చెందిన ముత్తినేని వీరన్నను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## మాజీ వార్డు సభ్యుడికి పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 29, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు చీకటి చిన్నరాజును కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మాజీ వార్డు సభ్యుడి తల్లి లక్ష్మి ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిందం కుమార్, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, మంద సోములు, మాదారపు చంద్రయ్య, వెంకన్న, సప్పిడి సాగర్, గణేష్, తాడెం ప్రభాకర్, ఒరుగంటి ప్రభాకర్‌రావు తదితరులు ఉన్నారు.

# మంథని వార్త



## హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథనిలో ఉన్న ఎస్సీ బాలికల వసతిగృహాన్ని ఆదివారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సందర్శించి హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ,బీసీ,హాస్టల్ లు అన్ని కూడా అద్దె భవనాల్లో కనీస సౌకర్యాలు లేక కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్లకు పక్కాభవనాల నిర్మించకుండా కేవలం కాంట్రాక్టుల మీదనే దృష్టి సారిస్తుందని విమర్శించారు.విద్యార్థులు భావితరాల భవిష్యత్తు అని చెప్పుకునే ఈ ప్రభుత్వాలు మరి విద్యార్థుల పట్ల చిన్నచూపు చూడ్డం చాలా దుర్మార్గమని అన్నారు.మంథనిలో ఉన్నటువంటి ఎస్సీ బాలికల వసతి గృహానికి ఇప్పటికీ కూడా బోర్డు లేకపోవడంతో విద్యార్థులకు అసలు హాస్టల్ ఉందా లేదా అనే సందేహం కలుగుతుంది అన్నారు.హాస్టల్ లో ఉండాల్సిన వార్డెన్ ఇంటికి పోవడం తో ఎవరు వచ్చినా కూడా అసలు హాస్టల్ బోర్డు లేకపోవడంతో విద్యార్థులు వెనుతిరిగిపోయే పరిస్థితి నెలకొంది.అక్కడ ఉన్నటువంటి వార్డెన్ యొక్క తీరు అసలు హాస్టల్ ఉంచడమా లేక తీసివేయడమా అనే తీరుగా వ్యవహరిస్తున్నారు అన్నారు.హాస్టల్ ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నప్పటికీ కూడా హాస్టల్ బోర్డు పెట్టకపోవడంతో హాస్టల్ కు రావలసిన విద్యార్థినిలు రాలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వార్డెన్ పై చర్యలు తీసుకొని వెంటనే హాస్టల్ కు బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ పాల్గొన్నారు.

## మహాన్యూస్ కార్యాలయం పై దాడి నీచమైన చర్య

### ప్రజా సంఘాల నాయకులు

మంథని రూరల్, ప్రభాతవార్త:



మహా న్యూస్ కార్యాలయం పై బిఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ప్రసారం చేసినందుకు వాస్తవ విషయాలను ప్రజలకు తెలియపరచినందుకు కొందరు బిఆర్ఎస్ గుండాలు మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసి సిబ్బంది పైన మహిళా జర్నలిస్టుల పైన దాడి చేసి కారులను,కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేయడం జరిగిందని ఇది అత్యంత హేయమైన పిరికిపంద చర్య అని అన్నారు.ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని రాజ్యాంగానికి నాలుగవ మూల స్తంభంగా ఉన్న మీడియా గొంతు నొక్కడం నీచమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించడంలో విఫలం చెందిందని విమర్శించారు.జర్నలిస్టులకు రక్షణ చట్టాలు తీసుకురావాలని దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మీడియా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎల్పుల సురేష్, పేరుక సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ రంగంలో బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు అందుకున్న నాల్ల వీరన్నకు అభినందనలు

**బయ్యారం ఎలక్ట్రికల్ అసోసియేషన్**

బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 29.



మానుకోట జిల్లా కేంద్రంలో కాక చుట్టుపక్క ప్రాంతాలకు సుపరిచితుడు ఎలక్ట్రికల్ రంగ దిగ్గజం గత 30 సంవత్సరాల నుండి ఎలక్ట్రికల్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నాల్ల వీరన్నకు రైతులకు అందించిన నాణ్యమైన సేవలకు గుర్తింపు గాను తెలంగాణ రాష్ట్రంలో మూడవ స్థానంలో, మానుకోట జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపిన సందర్భంగా నాల్ల వీరన్నకు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు దక్కింది.ఈ సందర్భంగా బయ్యారం ఎలక్ట్రికల్ అసోసియేషన్ తరపున నాల్లా వీరన్నకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం సికింద్రాబాద్ లోని సిఆర్ఐ తెలంగాణ రాష్ట్ర డీలర్ల సమావేశంలో మానుకోట జిల్లాకు చెందిన నాల్ల వీరన్న కి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు దక్కింది.ఈ అవార్డు సిఆర్ఐ పంపు జోనల్ మేనేజర్ మధుసూదన్, తెలంగాణ రీజియన్ మేనేజర్ శ్రీనివాస్, మహేందర్,రాము,సురేష్,సునీల్ తదితరులు అందించారు.తెలంగాణ రాష్ట్రంలో కెల్లా సిఆర్ఐ సేవలను రైతులకు నమ్మకమైన నాణ్యమైన వస్తువులను జిల్లా వ్యాప్తంగా అందించినందుకు గాను సేల్స్ విభాగంలో అగ్రగామిగా ఉండడంతో అవార్డు అందించినట్లు సిఆర్ఐ అధినేతలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నాళ్ల వీరన్న మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి రైతులకు నాణ్యమైన సేవలు ఇస్తున్నామని వారి శ్రేయస్సు మా శ్రేయస్సుగా భావించి వారికి సకాలంలో అందుబాటులో సరసమైన ధరలకే మోటర్లు,ఎలక్ట్రికల్ సామాగ్రి అందించామని భవిష్యత్తులో ఇంకా విస్తృత సేవలు చేస్తామని ఈ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. దీనితో అవార్డు దక్కిన అవార్డు గ్రహీతకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఆర్ఐ డీలర్లు ఎలక్ట్రికల్ దుకాణదారుల యాజమాన్లు తన స్నేహితులు శ్రేయోభిలాషులు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



గుర్తు తెలియని వాహనం డికొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ముడుపుగల్ గ్రామానికి చెందిన చందా తరుణ్(22) ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్నాడు. రోజు వారిగా బైక్ పై విధులకు వెళ్లే క్రమంలో తరుణ్ ని అయోధ్య ఎక్స్ రోడ్డు వద్ద గుర్తు తెలియని టాటా ఏస్ వాహనం డికోట్టడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సిపిఎం సీనియర్ నేత లింగంపల్లి బిక్షపతి మృతి!

**30న ఎల్లంపేటలో అంత్యక్రియలు.**

**మండల కార్యదర్శి గుండగాని. మధుసూదన్**

మరిపెడ ప్రభాతవార్త



మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు లింగంపల్లి. బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతూ! ఆదివారం మృతి చెందినట్టు మండల కార్యదర్శి గుండగాని. మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! గత వారం రోజుల క్రితం ఆయనకు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్, హార్ట్ ప్రాబ్లం తో అనారోగ్యానికి గురై బాధపడుతూ! లింగంపల్లి. బిక్షపతి గత వారం రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ ఐసీలో వైద్యం పొందుతున్నారు.పరిస్థితి విషమించి 29062025, ఆదివారం మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు చనిపోయారని వెల్లడించారు. బిక్షపతి కీ భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.కావున వారి అంత్యక్రియలు రేపు30న సోమవారం ఉదయం 9:30 నిమిషాలకి ఎల్లంపేట గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు. ఎల్లంపేటలోని వారి నివాసంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకుల సందర్శన కోసం ఉంచుతున్నట్లు తెలిపారు. బిక్షపతి మృతి సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరని లోటుగా ఉందని తెలిపారు. వారి మృతికి మండల కమిటీ పక్షాన సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. సోమవారం జరిగే అంత్యక్రియలో సిపిఎం రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని, జిల్లాలోని ఉన్న పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు తరలివచ్చి బిక్షపతి అంతిమయాత్రలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే మురళీనాయక్**

మహబూబాబాద్ టౌన్,జూన్ 29,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డ్ ఈదుల పూసపల్లి గ్రామంలో సాధారణ నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ. వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఈ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించండి

**ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు**

బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 29.

ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల గడువును జులై 31 వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించిన నేపథ్యంలో తాజాగా పదోతరగతి సప్లిమెంటరీ ఫలితాలు విడుదలైన సందర్భంగా బయ్యారం జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని విద్యార్థులకు బయ్యారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు సూచించారు.ఇక గడువు పొడిగింపు ఉండదని, ఇదే లాస్ట్ ఛాన్స్ అని ఒక ప్రకటనలో తెలిపారు.ఉన్నత ప్రమాణాలతో, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న బయ్యారం జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని బయ్యారం చుట్టపక్కల గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష యంతో చేసిన కృషిని ప్రజలందరూ గుర్తుంచలన్నారు.అనుభవం కలిగిన అధ్యాపకులు ఈ కళాశాలలో ఉన్నారని, కళాశాలలో సౌకర్యాలు మెరుగు పర్చాలనే సంకల్పంతో ఉన్నామని,విద్యార్థుల తల్లిదండ్రుల ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ తీసుకొని, భవిషత్ కూడా కళాశాల మనుగడ సాగించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయలు ప్రభుత్వం పిఎంఎచ్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేసింది.కాబట్టి ప్రభుత్వం కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఆర్థికంగా మీ తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా హాస్టల్ ఉచిత వసతి భోజన సదుపాయాలు ఉపయోగించుక ోవాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ రాజ్యలక్షి ్మ కోరారు.

## పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా బోధన

మహబూబాబాద్ బ్యూరో.ప్రభాత వార్త:

పర్యావరణం కలుషితంలో ప్లాస్టిక్ వినియోగం ఎంత అనర్థాలు దారితీస్తుందో తెలియజెప్పుతూ ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిరోధంపై సామాజిక మాధ్యమాల ద్వారా అనేక రూపాల్లో ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ప్రయత్నాలు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే డోర్నకల్ మండలంలోని చిలుకోడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జి టి రమేష్ అనే భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు.రోజువారి పాఠాలతో పాటు ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తున్నాడు.సాధారణ సిలబస్ కు అనుసంధానంగా పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్నారు. చెట్ల పెంపకం,నీటి వినియోగంతో పాటు నేడు ప్రపంచంలో పర్యావరణాన్ని కలుషితం చేసే మహమ్మారిగా మారిన ప్లాస్టిక్ వినియోగం గురించి కృత్యా బోధనల ద్వారా వివరిస్తూ ప్రత్యామ్నాయలను విద్యార్థులకు తెలియజేస్తున్నాడు.రోజువారీ దినచర్యలో భాగంగా ప్లాస్టిక్ ను ఏ విధంగా వినియోగిస్తున్నాము తెలియజేస్తూ వాటికి ప్రత్యామ్నాయంగా కాగితాల ద్వారా తయారు చేసి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగించేలా విద్యార్థుల్లో చైతన్యం తీసుకువస్తున్నాడు. ప్లాస్టిక్ వినియోగంలో 4 ఆర్ ల సూత్రం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వాడకంను తగ్గించడంతో పాటు,తిరిగి వినియోగించడం,పునరుత్పత్తి చేయడం ఎలా అనే విషయాలను భోదిస్తున్నాడు.అదేవిధంగా విద్యార్థుల చేత ఎకో ఫ్రెండ్లీ డస్ట్ బిన్స్ తయారు చేయించి, వాటిని ఇండ్లల్లో ఎలా వాడాలో వివరిస్తున్నాడు.విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించేలా బోధన సాగిస్తున్న రమేష్పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తన మిత్రులద్వారా పరిచయమున్న స్వచ్ఛంద సంస్థల ద్వారా కృషి చేస్తూ ఉన్నాడు.ఇటీవల పాఠశాలను సందర్శించిన జిల్లా అధికారులు రమేష్ ను అభినందించారు.

## బాల్య స్నేహితురాలికి ఆర్థిక చేయూత

మరిపెడ ప్రభాతవార్త

మండలంలోని ఎల్లంపేట గ్రామమ్లో ఆదివారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 199697 పదవ తరగతి చదువుకున్న బి.ఉపేంద్ర అనారోగ్యం బారిన పడింది. ఈ క్రమంలో భర్తతో విభేదాలతో తన తల్లి దండ్రుల స్వగ్రామమైన ఉగ్గంపల్లిలో తన కుమారుడితో కలిసి ఉంటుంది. ఇటీవల అనారోగ్య బారిన పడి 5 లక్షల వరకు ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది.ఇది గమనించిన చిన్ననాటి బాల్య మిత్రులు పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. జెట్టి. మురళి, జి.వెంకన్న, ఐ.నవీన్ ఎం.సుధాకర్,



## ప్రభుత్వ బడులను స్వయం మరణానికి గురి చేసే విధానాలను విడనాడాలి

**టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు**

**బలాష్టి రమేష్**

మహబూబాబాద్ ప్రభాతవార్త

ప్రభుత్వ బడులు వాటికవే మూసివేతకు చేరువయ్యేలా ప్రభుత్వం విధానాలను రూపొందిస్తున్నదని పైకి మాత్రం వాటిని ప్రోత్సాహిస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అన్నారు.ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక రకాల గురుకుల పాఠశాలల కారణంగా ప్రభుత్వ బడుల్లో పిల్లలు తగ్గిపోతుంటే ఇంకా కొత్త పేర్లతో కొత్త పాఠశాలలను నెలకొల్పి ప్రభుత్వ బడులను పూర్తిగా మూసివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.యంగ్




ఇండియా,ఇంటిగ్రేటెడ్, పబ్లిక్, ఫౌండేషన్ స్కూల్స్ పేరుతో కొత్త వాటి ఏర్పాటును మానుకొని ఉన్న పాఠశాలల బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని హితవుపలికారు. మోడల్ స్కూల్స్,ఏకలవ్య మోడల్ స్కూల్స్ ,కెజిబివి,ఎస్సి, ఎస్టీ,బీసీ,మైనారిటీ గురుకులాలు, స్పోర్ట్స్ స్కూల్స్,బెస్ట్ అవైలబుల్ స్కీం వంటివన్నీ సంప్రదాయ పాఠశాలలు లేకుండా చేసేందుకు దోహదం చేస్తున్నాయని అన్నారు.ఒకవైపు ప్రైవేట్ స్కూల్స్ దాడి,మరొక వైపు సొసైటీ గురుకులాల దాడిని తట్టుకొని విద్యార్థులను నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయులు కష్ట పడుతుంటే వారి మీద బురద జల్లే పనులు ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయడానికి పది శాతం ముడుపులు చెల్లించాల్సి వస్తుందని అవినీతి పరాకాష్టకు చేరిందని అన్నారు ప్రభుత్వం తాత్సారం చేస్తుందని మండిపడ్డారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, సోమారపు ఐలయ్య,జిల్లా కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాస్, చీకటి వెంకట్రామనర్సయ్య, చీకటి ఉపేందర్, వై. సాయిబాబు,రాచకొండ ఉపేందర్, టీ. రవీందర్,జి. కిషన్,పెండ్లి రవీందర్ రెడ్డి,కొండం జనార్ధన్, కె.వెంకటేశ్వర్లు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశాలు భేఖాతర్..!

◆జూనియర్ కళాశాలలోని పాఠశాల సామగ్రి బయట పెట్టిన సిబ్బంది

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కలశాలలోకి,శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాటశాల ఫర్నిచర్ ను ఇటీవల తరలించగా..మంత్రి ఆదేశాలు భేఖాతరు చేసి..ఫర్నిచర్ ను జూనియర్ కళాశాల వారు బయట పెట్టిన విషయం ఆదివారం వెలుగులోకి రాగా..ఈవిషయమై పలువురు విద్యావేత్తలు పలురకాలుగా చర్చించుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే..అతి పురాతన మెటుపల్లి ప్రభుత్వ పాటశాల శితిలావస్థలో ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఈనెల 22న కరీంనగర్ లో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు విన్నవించగా..జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రావు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరలించాలని ఆదేశాలు జారీచేశారు.ఈవిషయమై జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్ మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి ఈనెల 24న మెటుపల్లి లో శితిలావస్థలో ఉన్న పాఠశాలతో పాటు,తరగతుల నిర్వహణ కోసం పక్కనే ఉన్న జూనియర్ కళాశాలను సందర్శించారు.అలాగే కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సైతం మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి ఈనెల 27న శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాటశాలని సందర్శించడం జరిగింది.దీంతో పాఠశాల విద్యార్థుల ఫర్నిచర్ జూనియర్ కలశాలలో రెండు గదులలో ఉంచి ఈ నెల 28న తరగతులు సైతం నిర్వహించారు.ఈవిషయమై జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను ప్రభాతవార్త వివరణ కోరగా..మా విద్యార్థులకు గదులు సరిపోవని.. ఇంటర్ బోర్డ్ కమిషనర్ అనుమతి లేదని,అందుకే పై అధికారుల మోఖిక ఆదేశాల మేరకు పాఠశాల ఫర్నిచర్ బయట పెట్టామని,పాఠశాల విద్యార్థుల కోసం రెండు రేకుల షెడ్డు గదులు నిర్మించాలని అధికారులు చెప్పారని జూనియర్ కలాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రభాతవార్త తో తెలిపారు.అలాగే జిల్లా విద్యాశాఖ అధి కారి రాము నాయక్ ను ప్రభాతవార్త వివరణ కోరగా..జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు శిథిలావస్థలో గల పాటశాలని పరిశీలించి..పక్కనే ఉన్న జూనియర్ కళాశాల లో రెండు గదులు వాడుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలిపామని.. రెండు గదులు వాడుకోవడంతో జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని,నూతన పాఠశాల భవనం త్వరితగతిన పూర్తి అవుతుందని తెలిపారు.ఏది ఏమైనా ప్రభుత్వ పాటశాల విద్యార్థుల చదువు వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం,ప్రజాప్రతినిధుల పై ఉందని,వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మెటుపల్లి డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

◆ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◆తిప్పాపూర్ రాజన్న గోశాలలో 137 జతల కోడెల పంపిణీ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షి ంచాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓ రాధాభాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ముందు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

◆ అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలి

◆ స్థానిక పోరులో అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలి

◆ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి,ప్రభాతవార్త:



అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం గా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముందు సాగుతుం దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్స్ లో సంస్థాగత ఎన్నికల సందర్భంగా ఆదివారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకు లు,కార్యకర్తల సన్నాహక సమావేశంలో జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్,సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలుచేయడం జరుగు తుందన్నారు. ఉచితకరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లలాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నా రు.రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,సన్నవడ్ల కు రూ.500 బోనస్,రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమా చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన,రంగు మారిన వడ్లను కొనుగో లు చేయించడం జరిగిందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీనాయకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.ప్రతి గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని, కొన్ని గ్రామాలలో ఇప్పటికి కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఉన్నాడు లే మన కోసం తిరుగుతాడు అనుకుంటారని అన్నారు. అలాంటి ఆలోచన మంచిది కాదన్నారు. గ్రామాలలో ఉన్న నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పథకాలపై నోరు విప్పకుంటే మీకే నష్టం జరుగుతుందన్నారు. ఎన్నికల ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా నేను గెలవ డానికి ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు.మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.పెద్దపల్లి నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలను గెలవాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్లు మినుపాలా ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్,తిరుపతి రెడ్డి,గండు సంజీవ్,సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్ట ర్లు సయ్యద్ మస్రత్,బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక్ దామోదర్‌రావు,అరె సంతోష్, మండ లాల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజనవేనా సదయ్య, చిలుక సతీష్, బొజ్జ శ్రీనివాస్, కడారి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు అబ్బాయి గౌడ్, భూషణవేణి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

◆సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి ప్రభాతవార్త:



పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకాలు ఉన్నాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ ్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉమ్మడి వెల్గటూర్ మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి ్మ, షాదీముబారక్ చెక్కులను అలాగే 27 లక్షల 29వేల 500 రూపాయల విలువగల 92 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ,తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ ్మణ్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులకు మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని ఏ అవసరం వచ్చిన మీ లక్ష్ ్మణ్ కుమార్ ఎప్పుడు అండగా ఉంటాడని సంతకాల కోసం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానని సందర్భంగా వారు తెలిపారు , ఈ కార్యక్రమంలో. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ,మండల అధికారులు , రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, గెల్లు శ్రీనివాస్, గాజుల విజయ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు